వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 9, మార్చి, 2023 16 పేజీలు

## మహిళల ఆరోగ్యం... ఇంటికి సౌభాగ్యం




కలెక్టర్ కృష్ణ ఆదిత్య 16లో..

# వైద్యరంగానికి పెద్దపీట

ఉచిత మెగా వైద్యక్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించిన కేటీఆర్



2 లో..

పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మాత్యులు కల్లకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో బుధవారం రోజున ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసిఆర్‌తో మాట్లాడి ఏనుగల్లు గ్రామానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఈ గ్రామం చుట్టూ ఉన్న తండా ప్రజల కోసం గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తాము అదేవిధంగా గడ్డపార తండాకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పిస్తామన్నారు.



# అవసరానికే స్నేహమా!

ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్:

కేంద్రంపై దాడి చెయ్యడంలో బిఆర్ఎస్‌తో గొంతుకలిపి నడుస్తున్న వామపక్షాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల వామపక్షాలు అగ్రహంతో ఉన్నాయి. గతంలో సిఎం, మంత్రులు సభలు పెట్టినా ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వచ్చినా, ముందస్తుగా సిపిఐ, సిపియం ,కాంగ్రెస్ బిజెపి, వివిధ నక్సల్స్ గ్రూపులు, కుల సంఘాల నేతలను ముందస్తు అరెస్టులు చెయ్యడం మంత్రులు వెళ్లిన తర్వాత ఇంటికి పంపడం బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి సాగుతున్నది.

2 లో..

# స్త్రీ లేకపోతే సృష్టే లేదు

మంత్రి సత్యవతిరాథోడ్

2 లో..




ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

స్త్రీ లేకపోతే సృష్టిలో జీవంలేదని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేయూ క్యాంపస్‌లోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, గౌరవ అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, మేయర్ గుండుసుధారాణి, కేయూ వీసీ ఆచార్య టి.రమేష్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషనర్ ప్రవీణ్య పాల్గొన్నారు.

## గంగారం తహశీల్దార్ సస్పెన్షన్

ఇంచార్జిగా డిటి పద్మావతి



గంగారం, మార్చి 8, ప్రభాతవార్త

గంగారం మండల తహసిల్దార్‌గా పని చేస్తున్న సూర్యనారాయణపై సస్పెన్షన్ వేటు పడింది. పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు జరుగుతున్న కసరత్తుకు సంబంధించి తహసిల్దార్ తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నాడన్న అభియోగంపై జిల్లా కలెక్టర్ శశాంక ఈ చర్యలు చేపట్టారు.

16లో..

## అన్నిరంగాల్లో ముందంజలో ఉన్న మహిళలు



ఎలాంటి సమస్యనైనా సాధించే ప్రతిభ మహిళలది

16లో..

# మూన్నాళ్ల ముచ్చటే

- నిధులను దుభార చేసిన కాంట్రాక్టర్
- బంకు నిర్మించిన ఏడాదిలోనే కూలిన పునాదులు
- జీసీసీ అధికారులు పట్టింపులేకుండా పోయే
- అసంపూర్తిగా పనులు

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రజలు పెట్రోల్ కోసం ఇబ్బందులు పడకుండా సమీప గ్రామంలోనే పెట్రోల్ బంకు నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందుకోసం కోటిన్నర నిధులను మంజూరు చేయగా ఆ డబ్బులతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ రెండు సంవత్సరాలు క్రితం బంకు పనులను ప్రారంభించి పూర్తి చేశారు. తాడ్వాయి మండలం గంగారం సమీపంలో పెట్రోల్ బంకు నిర్మించారు. జీసీసీ ఆధ్వర్యంలో ఈ పెట్రోల్ బంకు పనులు నడుస్తున్నాయి. జీసీసీ అధికారులు పట్టింపు లేనితనంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పనులను నాణ్యతగా చేయకుండా నాసిరకంగా చేశారు.



2 లో..



# వైద్యరంగానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోగ్యమే మహాభాగ్యమని కరోనా వల్ల ఎంతో మంది ఎన్నో ఇబ్బందులు పడ్డారని, విద్య, వైద్య రంగాలకి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లాకు ఒకటి మెడికల్ ఆసుపత్రి కట్టిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రతిమ పౌండేషన్ మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం గొప్ప విషయం డబ్బును అందరు సంపాదించాలని, కానీ కొందరు మాత్రమే దానిని మంచి పనులు కోసం ఖర్చు చేస్తారని, పుట్టిన ప్రాంతం మీద ఉన్న మక్కువతోని ప్రతిమ ఫౌండేషన్ వారు ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు.

స్వచ్ఛమైన నీరు, గాలి, ఆహారం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా గోదావరి, కృష్ణ, నీరు ప్రతీ ఇంటికి అందిస్తున్నామన్నారు. హరితహారంలో 240 కోట్ల మొక్కలను పెట్టి స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నామన్నారు. ఎండాకలంలో కూడా చెరువులు, కాలవలు, నిండుగా ఉన్నాయి. ప్రతీ వాగు మీద చెక్ డ్యాము కనిపిస్తుందని కేసీఆర్ అంటే కే అంటే కాలువలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రియాజర్వాయర్లు మొత్తం జయలమయం చేయి రైతన్నలకు అండగా నిలబడీ రైతుబంధు ఇచ్చి రైతు బీమా ఇచ్చిన గొప్పవ్యక్తి అన్నారు.

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.....

ఈ గ్రామ ప్రజలకు నేను ఎంత సేవ చేసిన తక్కువే అని ఈ గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానన్నారు. మీ అందరికి రుణపడి ఉంటామన్నారు. ఎవరి సాయం లేకున్నాబాగా ఎదిగి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న బోయినపల్లి కుటుంబ సభ్యులను అందరు అభినందించాలన్నారు. నా శక్తి కొద్ది ఈ గ్రామం కోసం రోడ్డు సదుపాయాలను కల్పించామన్నారు. మహిళల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా ఎక్కువ గ్రామాల్లో మహిళలకు ఎక్కువ అవగాహన లేకపోవడం ల్ల టెస్టులు చేయించుకోవడం లేదు. బయట ప్రైవేటుగా ఏయించుకోవాలంటే చాలా ఖర్చు అవుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం మీకు ఉపయోగపడుతుందన్నారు. మీరు అందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. హరిణి, ప్రతీక్, బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వంగల్ రూర్బ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీలు పసునూరి దయాకర్, ఒద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ జడ్జిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# మూన్నాళ్ల ముచ్చటే

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే ఆసరాగా చేసుకుని సంబంధిత కాంట్రాక్టర్ పనులను ఇష్టారాజ్యంగా చేయడంతో వర్షపు నీరు నిలిచి పునాదుల్లో ఇంకుతున్నాయి. దీంతో పెట్రోల్ బంకు పునాదుల నాలుగు వైపులా పనులు కూల్తున్నాయి. పెట్రోల్ కోసం వచ్చిన వినియోగదారులు పునాదులు కూల్తున్నాయని, ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని, ఈ విషయాన్ని పలు దఫాలుగా ఏటూరునాగారం జీసీసీ అధికారులకు తెలిపారు. దీంతో పెట్రోల్ బంకు పనులు అసంపూర్తిగా చేసిన కాంట్రాక్టర్‌కు తెలపడంతో ఆరు నెలల క్రితం బంకు వద్దకు వస్తున్న కాంట్రాక్టర్ కూల్తున్న పనులపై సిమెంట్ క్రాస్‌ను చేసి వెళ్ళాడు. పెట్రోల్ బంకుపై స్లాబ్ నిర్మించకపోవడంతో పెట్రోల్‌ల వద్ద పనిచేస్తున్న సిబ్బంది వర్షానికి తడుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీసీసీ అధికారులు ఇప్పటికైనా పట్టించుకుని కూల్తున్న పునాదులను పటిష్టంగా చేయించి సిబ్బంది తడవకుండా పైన స్లాబ్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# స్త్రీ లేకపోతే సృష్టే లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల హక్కులకోసం ఉద్యమించి ప్రపంచానికే చాటిచెప్పిన గొప్ప వీర వనితల దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆమె అన్నారు. సమాజంలో మహిళలు అన్నిరంగాల్లోముందుకు పోతున్నారని, ఇంకా సమాజంలో మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కుటుంబ పోషణతోపాటు సమాజ అభ్యున్నతికి పాటుపడాల్సిన మహిళలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర మహిళలందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1857లో జరిగిన ఉద్యమంలో వారు దారపోసిన రక్తార్పణ కారణంగా అంతర్జాతీయ మహిళా హక్కుల కోసం చేపట్టిన ఉద్యమం అని ఆయన అన్నారు. నేడు విద్యావ్యవస్థలో 65శాతం మంది మహిళలు విద్యనభ్యసిస్తున్నారని, ఇది మహిళల్లో వచ్చిన చైతన్యమని ఆయన అన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నేడు ప్రతీ రంగంలో మహిళలు దూసుకపోతున్నారని, సమాజంలో ఇంకా మహిళలు అక్కడక్కడ సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిని నివారించుటకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందన్నారు. అనంతరం జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్, దీప్తిరెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్రాజు,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**రఘునాథపల్లి, మార్చి8 ప్రభాతవార్త :**

ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వెల్ది గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుధ్య కార్మికురాళ్లకు అంగన్‌వాడీ ఆయాలకు ఆశ కార్యకర్తలకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాళ్లకు, మహిళా వార్డుసభ్యులకు, ఐకేపీ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని,రాజకీయంగా ఎదగాలని అందుకు ప్రతీ ఒక్కరు తమ హక్కులకోసం పోరాడాలని తెలిపారు. కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, వార్డుసభ్యురాలు పెండ్లి లావణ్య, కొయ్యడ సుగుణ, ఐకేపీ సిబ్బంది సంకె పుష్ప, సింగాపురం పద్మ, వైద్యసిబ్బంది అంజమ్మ, కల్పన, సరస్వతి, రాజమణి, కార్యదర్శి సాయిబాబా, కారోబార్ కొయ్యడ బిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మేయర్‌కు ఘన సన్మానం

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి8 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై మాట్లాడుతూ..ఏ కుటుంబాన్ని కానీ, రాష్ట్రాన్ని, దేశాన్ని ఉన్నత స్థితిలో నిలపడంలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మేయర్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి8 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహించడం వలన మరింత అభివృద్ధిని సాధిస్తారని అన్నారు. అనంతరం ఆర్‌పి మహేశ్వరి, అంగన్‌వాడి ఆయాలు పార్వతి, పద్మ, శైలజ, సీనియర్ సిటిజన్ నాక్ శిక్షకురాలు కృష్ణవేణిలను శాలువాతో సత్కరించారు.

# అవసరానికే స్నేహమా!



(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం తొర్రూర్‌లో కెటిఆర్ సభ జరిగింది వామపక్షాలను అరెస్టుల నుండి మినహాయిస్తారని అనుకుంటే పాతపద్దతినే అమలు చేసింది. కలిసి పోటీ చేసి బిజెపిని రాష్ట్రంలో అడుగు పెట్టకుండా చెయ్యడం కోసం వామపక్షాలు బిఆర్ఎస్‌కు దగరయ్యాయి. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఇద్దరిమద్య బందం బలపడుతూ వచ్చింది. నాటి నుండి వామపక్షాలు తమ గొంతును రాష్టంపై కాకుండా కేంద్రంపై ఎక్కుపెడుతూ తీవ్రస్థాయిలో దుమ్మెతి పోస్తున్నది. ఈ విషయంలో బిఆర్ఎస్ వామపక్షాలు ఒకే గొంతుకై బిజెపిపై పిడికిలి బిగిస్తున్నాయి.బిజెపిని డీకొట్డడంలో బిఆర్ఎస్ గట్టిగానే పోరాడుతున్నది తాము కూడా నమ్ముతున్నామని చెప్పినవిషయం విదితమే. సిపియం ఒకడుగు ముందుకువేసి కాంగ్రెస్ పార్టీ బిజెపిపై విరుచుకుపడాల్సింది పోయి బిఆర్ఎస్‌పై ఎక్కువ దాడిని పెంచిందని ఇది మంచిది కాదని హితువు కూడా చెప్పిన విషయం విదితమే. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో వెనకబడి ఉన్నా,వాటి జోలికి గతంలో పోయినంత తీవ్రస్థాయిలో పోవడంలేదు. బయ్యారంలో ఉక్కు ప్యాక్టరీని కేంద్రం పెట్టక పోయినా తామే సింగరేణితో అనుసందానం చేసి నిర్మిస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇప్పుడు వామపక్షాలు అడగటం లేదు. వీళ్లుకూడా నేరుగా కేంద్రం పైననే మూకుమ్మడి దాడిచూస్తూ విభజన చట్టంలో పొందుపర్చిన బయ్యారం ఉక్కుహామీని అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రంనే దోషిగా నిబట పనిలోనే ఉన్నారు. పరిశ్రమలను ప్రయివేట్ పరం చెయ్యడాన్ని కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తారు కాని బయ్యారం ఉక్కుపరిశ్రమ ఏర్పాటు, అదానికి ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం చర్చలు అపై అసంస్థప్రతినిదలు అదేవిదంగా జిల్లామైనింగ్ అదికారులు కలిసి వారం రోజులక్రితం ఇనుపఖనిజం ఉన్న బయ్యారం ప్రాంతంలో రెండు రోజుల పాటు సర్వేచేశారు. ఈవిషయంలో కేవలం నక్సల్స్ గ్రూపులు మాత్రమే ముందుకు వచ్చి ప్రభుత్వమే ఇక్కడ స్టీల్‌పాక్టరీ నిర్మించాలని ప్రయివేట్ వ్యక్తులకుఅప్పగించవద్దని డిమాండ్ చేసింది .కాని వామపక్షాలు మౌనంగానే ఉన్నాయి. వచ్చె ఎన్నికల్లో బిఆర్ఎస్‌తోనే కలిసి ముందుకు పోతామని వామపక్షనేతలే ముందస్తుగా చెప్పడం అదే రీతిలోనే అడుగులు పడటం నడుస్తున్నది.తమ క్యాడర్‌కు కూడా ప్రదాన శత్రువు బిజెపి కాబట్టి దానిని ఎదుర్కోనే సత్తా ఉన్న పార్టీ బిఆర్ఎస్ అందుకే కలిసి పోటికి సానుకూలంగా ఉన్నామని చెప్పడం ఇదే సమయంలో కొందరు కాంగ్రెస్‌తో కలిసి పోవచ్చుగదా అనే ప్రశ్నలకు కూడా సమాదానం చెబుతున్నారు కాంగ్రెస్‌కు రాష్ట్రంలో అసత్తాలేదు దీనికి తోడు నిరంతం ఒకరిపై ఒకరు అరోపణలు చేసుకోవడం కాంగ్రెస్‌ను వాళ్లకు వాళ్లె నష్టపర్చుకోవడం చూస్తునే ఉన్నాము. ఇలాంటి పరిస్థితిలో తెలంగాణాలో బిజెపిని అడుగు పెట్టనివ్వరాదని అందుకు సరైన వేదిక ఇప్పుడు బిఆర్ఎస్‌తో కలిసి ఎన్నికల్లో ముందుకు పోవడమే ప్రస్తుత కర్తవ్యమని చెప్పడంజరుతుంది. వామపక్షాలు బిఆర్ఎస్‌ను వెనకేసుకు రావడం, అవినీతి విషయంలో లిక్కర్‌కు సంబందించి కవితపై ఈడి సమన్లు పంపినా, ఇది బిజెపి ప్రతిపక్షాలను వేదిస్తున్నదని, గవర్నర్ విషయంలో కూడా బిఆర్ఎస్ కు అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు. మునుగోడు ఎన్నికలకు ముందు ఉన్న వైరం లేకపోవడం ఉప ఎన్నిక తర్వాత ఇద్దరి మద్య ప్రేమబందం పెరగం దీంతో వామపక్షాలు తమదాడిని రాష్టంపై తగ్గించి కేంద్రంపై పెంచడం ఇదే సమయంలో కేంద్రంలోని బిజెపిపై కలిసి నడుంబిగించడం అందులో బాగమంగానే ఖమ్మంలో బిఆర్ఎస్ అవిర్భావ సభకు కేరళ సియంతో పాటు

రాష్టంలో సిపిఐ సిపియం రాష్టకార్యదర్శులు పాల్గోన్న విషయం విదితమే .ఇంతగా కలిసి నడుస్తున్న మిత్రులను అరెస్ట్ చెయ్యడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వామపక్షాలు బిఆర్ఎస్‌కు అంతగా దగ్గరగా అవుతున్నప్పటికి ప్రభుత్వ బుద్ధిమారలేదు బుదవారం మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్‌లో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చె సందర్బంలో బారి బహిరంగ సభను ఏర్పాటు చెయ్యగా ఈసభకు మంత్రి కెటిఆర్ హజరైనారు. సిపిఐ,సిపియం లతో పాటు కాంగ్రెస్ , బిజెపి.న్యూడెమోక్రసి, ప్రజాపంథా, బిఎస్‌పి, పిడియుస్‌యు,కులసంఘాలనేతలను ముందస్తుగా అరెస్ట్‌చేసి సభ ముగిసిన తర్వాత విడుదలచేశారు. తమ నేతలను ప్రభుత్వం అరెస్ట్ చెయ్యడంపై వాపక్షనేతలు మాత్రం గుర్రుగా ఉన్నారు.

### అరెస్ట్‌లపై మండిపడ్డ వామపక్షాలు

తెల్లవారుజామున 5గంటలకే అరెస్ట్ చేసి అనేక పోలీసుస్టేషన్లకుతరలించి అక్రమంగా నిర్బందించారని ప్రభుత్వతీరుపై సిపిఐ సిపియంనాయకులు మండిపడ్డారు. గతప్రభుత్వాలకు ఈ ప్రభుత్వానికి తేడా లేదనిపిస్తుందని అరోపించారు ఈఅక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండించారు.





# జాతరకు రాజకీయ ప్రభబండ్ల సందడి



**చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త**

కొమ్మాల జాతరకు రాజకీయ ప్రభబండ్లు సందడి చేశాయి. గీసుగొండ మండలం కొమ్మాలలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర తొలి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభమైంది. ఇందుకు గాను మండలంలోని భక్తులు, భారీగా తరలివెళ్లారు. వీటితే పాటే రాజకీయ ప్రభబండ్ల సందడి కనిపించింది. చాలా సంవత్సరాల అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రభబండ్లు పోటాపోటిన తరలివెళ్లాయి. మండలంలోని అక్కల్‌చెడ, లింగాపురం, ఎల్లాయిగూడెం, ఉప్పరపల్లి తదితర గ్రామాల నుండి కాంగ్రెస్ ప్రభబండ్లు భారీ ఎత్తున తరలివెళ్లాయి. అక్కల్‌చెడలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, భూక్య సురేష్ ఆధ్వర్యంలో ప్రభ బండిని తరలించారు. మంగళవారం రాత్రి నుండే డప్పు చప్పుళ్ల, నృత్యాలతో కార్యకర్తలు కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనంతరం మండల కేంద్రం చెన్నారావుపేట ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు కోలాహలం చేశారు. అలాగే వివిధ గ్రామాల నుండి సైతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ఆధ్వర్యంలో....

కాగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొమ్మాల జాతరకు ప్రభబండ్లు తరలివెళ్లాయి. మండల కేంద్రం చెన్నారావుపేటలో టీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా కోఆప్షన్‌సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్యల ఆధ్వర్యంలో జెండా ఊపగా ప్రభబండి తరలివెళ్లింది. అలాగే ఖాదర్‌పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ప్రభబండ్లతో జాతరకు తరలివెళ్లారు.

## సబ్సిడీ మోటర్ల అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలి



**నల్లబెల్లి, మార్చి 8, ప్రభాతవార్త**

రైతులు వ్యవసాయానికి అవసరమయ్యే సబ్సిడీ మోటర్లను సద్వినియోగ పర్చుకోవాలని నర్సంపేట డివిజన్ ఇంచార్జి ఉద్యానవన అధికారి ఎన్.తిరుపతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుదవారం రైతు వేదిక ప్రాంగణంలో ఇటీవల సబ్సిడీ మోటర్ల కోసం దరఖాస్తు చేసుకున్న అన్నదాతలకు స్థానిక వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ మోటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి తిరుపతి మాట్లాడుతూ గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులకు సబ్సిడీ మోటర్లను అందజేయడం జరిగిందని రైతుల కోసం మరోమారు ఈ నెల 10 వరకు దరఖాస్తుల కోసం గడువు పొడిగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇవో శ్రీకాంత్, టెక్స్‌మో కంకపెనీ డీలర్ రవి, రైతులు అనుముల మల్లారెడ్డి, ఎడ్డె శ్రీకాంత్, బత్తిని పెద్ద రవి, గుండాల అనిల్‌కుమార్, ఎడ్డె సవిత, తదితర రైతులతో పాటు కంపెని సిబ్బంది, సుదర్శన్, ఎల్లయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మానుకోట ఎమ్మెల్యే

**కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త**



మండలంలోని అమీనాపురం గ్రామంలో నిర్వహిస్తున్న జ్యోతిరావుపూలే విద్యాలయంలో బుధవారం నిర్వహించిన మహిళాదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురుకులం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ మొక్కలు నాటి ఈ సమాజానికి ప్రకృతి సంపదను అందజేయాలని కోరారు. మొక్కలు విస్తృతంగా నాటడం వల్ల వర్షాలు విస్తారంగా కురుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమణిరమేష్, ఎండి నజీర్, ప్రవీణ్, రమేష్, శ్రీను, దుర్గేష్, యుగంధర్, నీలిమ, రజని పాల్గొన్నారు.

## జెఎసి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సన్మానం

**చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో బుదవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు. పనిఒత్తిడి ఉన్నప్పటికి నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందిస్తున్న వైద్య సిబ్బందిని ప్రోత్సహించేందుకు జేఏసీ ముందుకు వచ్చింది. ఈ మేరకు డివిజన్ ఇంచార్జి నర్మెట్ట యాదగిరి అధ్యక్షతన వైద్యురాలు సరోజనతో పాటు స్టాఫ్ నర్సు స్వరూపారాణి, మహిళా సమాఖ్య కార్యదర్శి గోపు మమత, తాళ్ల కరుణశ్రీ, ఆశా కార్యకర్త పైస అనిత, సీనియర్ సిటిజన్ బండి లక్ష్మి, హెచ్‌వి రమణకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైదస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, సొసైటి చైర్మన్ మురహరి రవి, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ప్రకాష్ , మధుసుదన్, జేఏసీ డివిజన్ నాయకులు తీగల అశోక్, టిఆర్ఎస్ గ్రామ ఎస్సీసెల్ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య, వార్డు సభ్యులు జంగిలి సదయ్య, పందిర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పథకం మహిళలకు వరంలాంటిది

– డిప్యూటిడీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్

**చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త**



ప్రత్యేక ఆరోగ్య పతకం తెలంగాణ మహిళలకు ఒక వరం లాంటిదని నర్సంపేట డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నూతనంగా మహిళల కోసం ఆరోగ్య మహిళా అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా వారంలో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు, సేవలు నిర్వహిస్తు ంటారు. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వీటి ద్వారా కేవలం మహిళలకు లైంగికంగా వచ్చే అంటువ్యాదులు, మూత్రనాలాలు, గర్భకోశ, క్యాన్సర్, విటమిన్‌లోపం, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ వంటి ఏన్నో రకాల వైద్యపరీక్షలు, సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. వీటిపై వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇలాంటి పథకం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ జిల్లాలో ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడీషనల్ డైరెక్టర్ డా.పుష్ప, డిప్యూటి తహసీల్దార్ మధుసుధన్, వైద్యాధికారులు డాక్టర్ సరోజ, సుమన్, సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, ఆప్తాలమిక్ అధికారి ప్రసాద్, నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మహిళల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



**నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త**

దేశంలో రాష్ట్రంలో మహిళల కోసం ఏర్పాటు చేసినటువంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమా డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణం కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జుల ఉమా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత పేరిట అనేక వాగ్ధానాలు చేసి వాటి అమలులో విఫలమయ్యారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మనువాద భావాజాలంతో మహిళా హక్కులను కాలరాస్తుందని అన్నారు.సమాజంలో మహిళలకు రాజకీయ సామాజిక తమవంతు పాత్ర పోషించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.దేశవ్యాప్తంగా మహిళలపై హింస తీవ్రంగా పెరుగుతుంటే వాటిని అరికట్టాల్సినటువంటి ప్రభుత్వాలు రక్షణ చట్టాలను తీసుకొచ్చి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఆ చట్టాలను వివరిస్తున్నారని విమర్శించారు.దేశవ్యాప్తంగా ఉన్న మహిళలఉ అందరినీ ఐక్యం చేసి మహిళా హక్కులే మానవ హక్కులని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, నాయకులు తాళ్లపల్లి ప్రవళిక, పాశం శ్రీలత, జెట్టి విజయలక్ష్మి, గణిపాక ఇంద్ర, శీలం యాకలక్ష్మి, గట్టి సమ్మక్క, మహిళలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త**



విద్యార్థులు క్రమ శిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఎఫ్‌డీసీ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కూర్మాచలం పుట్టిన రోజు సందర్భంగా బుదవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్‌ను, స్టేషనరిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొనపాటి జనార్ధన్‌రెడ్డి, వార్డు మెంబర్ తెప్ప శంకర్, కడారి రాజు, గొల్లైన అశోక్‌లు పాల్గొన్నారు. సమాజంలో మహిళలను చేరదీసి మనోధైర్యం కల్పించాలని సర్పంచ్ విద్యాసాగర్, ప్రశాంతి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులతో పాటు స్త్రీలను సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు మెంబర్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, సీఏలు రడం కవిత, సంకటి రాజిత, లావణ్య, తెప్ప రాధిక, మురహరి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పోరాట స్పూర్తిని అలవర్చుకోవాలి

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త

మహిళలు పోరాట స్పూర్తిని అలవర్చుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల మహిళలకు సూచించారు. బుదవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ల స్వామి, మండల కార్యదర్శి మొగులోజు శారధ, మండల అధ్యక్షులు పనునూటి స్వామి, పోగుల అశోక్, శంకరన్న, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పలిమెల, మార్చి 7, ప్రభాతవార్త



పలిమెల మండలకేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు అన్నింటిని ఎదుర్కోని ముందు వరుసలో నిలబడ్డప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలు సర్పంచ్ పుష్పలత-తిరుపతికి శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కురుసం బుచ్చక్క, అంగన్‌వాడీ టీచర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## టియూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ప్రభాకర్

మల్హర్‌రావు, మార్చి 7, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియూఎఫ్) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ముడితనపెల్లి ప్రభాకర్‌ను నియమిస్తూ టియూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. నియామకానికి సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డికి ఉద్యమకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యకారులకు ప్రధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 12వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకై ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సుకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రామయ్య ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మహిళా ఉద్యోగులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, పూర్ణచందర్ రావు, సూపరిండెంట్ హూస్సేన్, ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య, మహిళా ఉద్యోగులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

భూపాలపల్లి రూరల్, మార్చి08, ప్రభాతవార్త



దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోమురయ్య భవనంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ మహిళలపై వివక్ష చూపరాదని, మహిళలు అన్ని రంగాల్లో మగవారితో సమానంగా దూసుకుపోతున్నారని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని, ఈ మద్య మహిళలపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు పెరిగిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇటివల మెడికో ప్రీతిని తోటి మెడికల్ విద్యార్థి వేదింపుల మూలంగా ఆత్మహత్యకు పాల్పడిందని, మహిళలపై వేదింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వేదింపులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పలువురు మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట రజిత, బామండ్లపల్లి శీరీషకుమార్, అక్షయ, సుధారాణి, మోటపలుకుల సుజాత, జడల రాజేశ్వరి, పొనగంటి లావణ్య, వనిత, శోభా, చల్ల మౌనిక, సౌజన్య తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లక్క ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూర్ణచందర్ రావు, మహిళా విభాగం నాయకురాళ్లు సరోజన, కర్ణ, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, గుండా రవీందర్, జన్నె యుగేంధర్, రాజేందర్, ఉయ్యాల రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శలో ఆకట్టుకున్న మహిళా దినోత్సవ వేడుకలు

కాటారం, మార్చి 7, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఎంపిపికి ఘన సన్మానం



చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త

చిట్యాల ఎంపిపి దావు వినోదకు ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపిపిని మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిడిఓ రామయ్య, సూపరిండెంట్ హూస్సేన్, సర్పంచ్‌లు పూర్ణచందర్ రావు, పుట్టపాక మహేందర్, బిఆర్ఎస్ నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**-అజ్ఞాత వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలి**

**-పలిమెల ఎస్ఐ అరుణ్**

పలిమెల, మార్చి 7, ప్రభాతవార్త



మండలంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన సరే ఉపేక్షించేది లేదని పలిమెల ఎస్ఐ అరుణ్ హెచ్చరించారు. బుధవారం పలిమెల మండలకేంద్రంలోని గుత్తికోయ గూడెంలో కార్టెన్‌సర్‌న, నిర్వహించారు. అదేవిధంగా పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్థులతో మాట్లాడారు. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యకలాపాలను నడిపే వారికి సహకరించడం చట్టరీత్యా నేరమన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

**-కానిస్టేబుల్ అశోక్ సహాయం :** గుత్తికోయ గూడెంలో నివసిస్తున్న 16గిరిజన కుటుంబాలకు 9రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. పలిమెల పోలీస్ స్టేషన్‌లోని కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న అశోక్ వారి తండ్రి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రుల పేరుతో నిత్యావసరాలైన 15కిలోల బియ్యంతో పాటు వంట నూనె, పప్పులు, ఉల్లిగడ్డ, ఆలుగడ్డ, చక్కర, ఛాయపత్త, కారంపొడి తదితర సరుకులను గిరిజనులకు అందించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌తో పాటు సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ మహిళా ఆరోగ్యాంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతీ మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు.పర్వతగిరి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆసుపత్రిలో వరంగల్ జిల్లా కలెక్టర్ గోపితో కలిసి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్ధేశంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఆరోగ్య మహిళా పథకం ద్వారా పీహెచ్‌సీ,యూపీహెచ్‌సీ,బస్తీ దావఖానల్లో ప్రతి మంగళవారం ప్రత్యేకంగా ఎదుర్కొనే అనేక రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించనున్నట్లు వెల్లడించారు..మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలుఓరల్,



సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్, థైరాయిడ్‌పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం.అయోడిన్ సమస్య, ఫోలిక్‌యాసిడ్,ఐరన్‌లోపంతో పాటు విటమిన్ బీ12, విటమిన్ డీ పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేయడం. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు.మెనోపాజ్ దశకు సంబంధించి పరీక్షలు చేసి,అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతో పాటు కౌన్సిలింగ్ నిర్వహించడం. నెలసరి, సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి, వైద్యంతో పాటు అవగాహన కల్పించడం.అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయడం సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు చేసి,అవగాహన కల్పించడం,అవసరమైన వారికి వైద్యం అందించడం.బరువు నియంత్రణ, యోగా, వ్యాయామంపై అవగాహన కల్పించడం వంటి ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించడంతో పాటు అవసరమైన ఔషాదలను సైతం ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు.మహిళలు ఈ ఆరోగ్య మహిళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

మహబూబాబాద్॥చిన్నగూడూరు, మార్చి08,ప్రభాతవార్త:

రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. బుధవారం మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు చొటేలేకుండా ఆయా పార్టీల నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ చిన్నగూడూరు మండల అద్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్టంలో నిజాం పాలన సాగుతొందని తీవ్రంగా దుయబట్టారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చి ఉంటే ఇలాంటి అరెస్టలు ఎందుకు ఉంటాయని ప్రశ్నించారు. వారి తప్పులను ఎక్కడ ఎండగడుతామో అని భయంతో ముందస్తుగానే తమను ఇంటివద్దకు వచ్చి తెల్లవారుజామున 3గంటలకే అరెస్ట్ చేశారని, ఇలాంటి నీచ రాజకీయానికి స్వస్తిచెప్పి రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో చిన్నగూడూరు మండలపార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వడ్లకొండ ఆదాం, ప్రధానకార్యదర్శి పట్లరవికిరణ్, గుగులోతు బిక్కునాయక్, బోయిన వెంకన్న, లక్ష్మణ్, సోమన్న, మధు తదితరులు ఉన్నారు.

## మార్చి 8 శ్రామిక పోరాటదినం స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

**ఎస్ఎఫ్‌డబ్ల్యూ రాష్ట ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరాస్తూ వారిని అణచివేస్తున్నారని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐడబ్ల్యూ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం అశోక సెంటర్ నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గాలు బ్రాహ్మణీయ, హిందుత్వ మనస్మృతి వ్యవస్థలను బలోపేతం చేస్తూ మహిళల హక్కులను కాల రాస్తున్నాయని రాఓపించారు. శ్రామిక మహిళల పోరాట స్పూర్తిని చాటి చెప్పే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాలకవర్గాలు తప్పుదోవ పట్టిస్తూ ముగ్గుల పోటీలు, అందాల పోటీలు నిర్వహిస్తూ స్త్రీని బానిసగా మార్చేసి సిద్దాంతాలను మహిళలపై రుద్దుతున్నారని ఆరోపించారు. మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దీన, యాస్మిన్, రజిత, ఉమ, తిరుమల, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు వేతనాలు పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని 11విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకుల యొక్క వేతనాలు పెంచాలని చెప్పి బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగస్తులకు అందరికి 30శాతం వేతనాలు పెరిగాయని, యూనివర్శిటిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఇంకా వేతనాలు పెంచలేదని ఈసందర్భంగా వారు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యనివర్శిటిస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ బ్లెస్సి ప్రియాంక, డా.ఉషాకిరణ్‌మై, డా.సుజాత, డా.రాధిక, డా.సునీత, డా.భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

## తక్షణం శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలి

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:



వేలల్లో పెట్టుబడిగా పెట్టి పంటలను వేయగా తీరా వేసిన పంటలకు నీరందక వరిపంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా పాఖాలయేటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేసి రైతును ఆదుకోవాలని వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏటిపరివాహక వరిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతియేటా పాఖాల యేటిపరివాహక ప్రాంతాలలో రైతులు సుమారు 1500ఎకరాలు వరిసాగు చేసుకుంటారని, యేటిలో నీరుఅడుగంటితే ప్రభుత్వం శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయడం దీంతో వరిపంటకు పూర్తిస్థాయిలో నీరంది పంట చేతికందడంతో రైతుగుండెనిబ్బరంగా ఉంటున్నాడరన్నారు. ఈయేడాది యేటిలో నీరుఅడుగంటి వరి పంటలకు నీర ందక రోజులు దాటుతున్నాయని, సరియైన సమయంలో పంటకు నీరందకపోతే వేసిపంటలు ఎండిపోయి వేలల్లో నష్టం వాటిల్లుతుందని రైతు మానసికంగా ఆందోళన చెందుతున్నాడని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కనీసం చట్టుప్రక్కల గ్రామాలకు చెందిన పశువుల తాగడానికి కూడ చుక్కనీరులేక పశువులు అల్లాడుతున్నాయని, తక్షణం శ్రీరాంసాగర్ నీటిని పాఖాలయేటికి ఇడుదల చేసి రైతు, పాడిపశువులను కాపాడాలని తక్షణం సంబందిత అధికారుల స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో గుగలోత్ వెంకటేష్, జంపాల వెంకన్న, దార్ల నాగేష్, కొమ్రరాజు రాములు, భూషణం, బజార్, జగదీష్, తదితరులున్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం కళాశాలలోని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్నఐలయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య టి.రమేష్ హాజరై మాట్లాడుతూ సమాజానికి మూలం మహిళ అని, ఐతే సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు కొన్ని ఉన్నప్పటికీ వంటింటినుంచి అత్యున్నతమైన అంతరిక్ష స్థాయికి ఎదిగిన మహిళలు ఉన్నారని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ మహిళ ఎదుగుదలకు చేయూత అందించాలని అన్నారు. జిల్లా సెషన్ జడ్జి సి.పావని మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా, ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా సమాజంలో నిలతొక్కుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని పైకిరావాలని సూచించారు. వైస్‌ప్రిన్సిపాల్, అధ్యయన కేంద్రం డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన స్థానానికి ఎదుగుదలకు సమాజంలో అందరి సహాయ సహకారాలు అవసరమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి సంరక్షణ

**- దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఇంటిల్లి పాది యోగ క్షేమాలు చూసుకునే మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంరక్షణలో ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుదవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హంటర్ రోడ్డులోని న్యూశాయంపేట హెల్త్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ క్లినింగ్‌ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఉమెన్ క్లీనిక్‌లో ప్రతి మంగళవారం రోజున ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించిన ఎనిమిది రకాల పరీక్షలను ఉచితంగా అందజేయనున్నారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వాటిలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను, పీహెచ్‌సీ సిబ్బందిని సన్మానించుటము అని తెలిపారు. మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిభ స్వచ్ఛంద సేవ మరియు కన్స్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నెహ్రూ నగర్‌లో చైతన్య సదస్సు జరిగింది.ముందుగా కేక్ కట్ చేసి తర్వాత ఉత్తమ మహిళలుగా ఎంపిక చేసిన కాసర్ల జయప్రదకి, చిలువేరు రజినీ భారతికి మరియు గుర్రపు అరుణకు వారి సేవలకు గుర్తింపుగా అవార్డులు, శీల్డులు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.తదుపరి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండీ రయభోస్ సామాజికవేత్త,వనప్రేమి అవార్డు గ్రహీత మాట్లాడుతూ స్త్రీ సాధికారత సాధించిన ఈ రోజు ఎంతో శుభదినం అన్నారు.అయినా స్త్రీ జనాభాలో సగం,ఆకాశంలో సగం,అవనిలో సగం అంటూ పొగటమే కానీ చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించక పోవడం, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించకపోవడం స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలకు కూడా స్త్రీకి అన్యాయమే జరుగుతున్నది.స్త్రీ ఒక తల్లిగా, చెల్లిగా, ఇల్లాలుగా, అత్తగా, స్నేహితురాలిగా ఉంటూ పురుషులకు అన్నింటా ప్రేమను చూపిస్తున్నది.ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువగా ఉండే ఈ సమాజాన్ని స్వాయంసహాయక ఎస్‌హెచ్‌జీ సంఘాలుగా ఏర్పడి పరస్పర సహకారంతో నిజాయితీతో తన కుటుంబాన్ని,సమాజాన్ని ఈ దేశాన్ని అభివృద్ధి చెందేటట్లు చేసిన గొప్ప ఆర్థికవేత్త.బ్యాంకులను కూడా మరిపించే ఒక లక్ష్మీ దేవత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ సభ్యులు ఈగ సత్యనారాయణ, వసంత రాజోజు, రవీందర్, ప్రతిభ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, కొయ్యడ సరళ, నగెళ్ళి కనకలక్ష్మి, వంద మంది మహిళలు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాగా 631 సంఘాలకు గాను వడ్డీలేని రూపాయలు 31లక్ష92వేల ప్రొసీడింగ్ కాపీలను ఆయా సంఘాలకు అందించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కాగా పలు ప్రాజెక్టు కాంపిటీషన్‌లో లింగగిరి గ్రామం అశ్విని, జల్లి ఫర్వీన్, అస్న, శృతి, మంజుల, వెంకటేశ్వర్లుకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, సొసైటి చైర్మన్ మురహరి రవి, డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్, సమాఖ్య కార్యదర్శి గోపు మమత, ఏపిఎం ఈశ్వరయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో...**

స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, హెచ్ఎం గోదాదేవి, కవిత, రమ్య, సరస్వతి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో విద్యా సంస్థల బాధ్యురాలు కంది విజయ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

దుగ్గొండిలో....

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏ పనినైనా సాధించుకోవచ్చన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సునీల్, కోటి, కిరణ్, రమేష్, బషీర్, రవీందర్, కృష్ణమూర్తి, కర్ణాకర్, సంతోష్, సంపత్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మహిళలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ దూలం మంజులను నల్లబెల్లి మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతూ రానిస్తున్నారని అలాంటి మహిళలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు ఎండి.చాంద్‌పాషా, కార్యదర్శి మిట్టగడుపుల సాంబయ్య, జంగిలి రాజు, పెసరు శ్రీనివాస్, గుండెకారి మోహన్‌రావు, బండారి భాస్కర్, సల్ల రమేష్, కడియాల ప్రవీణ్, ముల్యాల రాజేందర్, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డా.పుష్ప**

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలన్నింటిని సమర్ధవంతంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా.పుష్ప అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నర్సంపేట డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్‌తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేట్ అడిషనల్ డైరెక్టర్ పిహెచ్‌సిలోని రికార్డులు, రిజిష్టర్లు పరిశీలించారు. కాగా క్షేత్ర స్థాయిలో వైద్య, ఆరోగ్య సేవలు ఎలా అందుతున్నాయి. సిబ్బంది పనితీరు వంటి అనేక అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే సిబ్బంది పనితీరు ఎంతో మెరుగైందన్నారు. అన్ని రకాల సేవలు, క్షేత్రస్థాయిలో అమలు జరగాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ యొక్క రోజువారి విధులకు ఆటంకం కలిగించవద్దన్నారు. తాను చేసే పనుల గురించి ప్రగతి ఆన్‌లైన్‌తో పాటు రికార్డులు భద్రపరచాలన్నారు. ఇలా సిబ్బంది పనితీరును బట్టే ప్రజల్లో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని సరోజ, సుమన్, సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.



# పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదించాలి




నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త

శ్రమ దోపిడి అణిచివేతకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు తోట చంద్రకళ డిమాండ్ చేశారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా భారత మహిళా సమైక్య,ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో పాలక కవిత అధ్యక్షతన సిపిఐ కాలనీ నర్సంపేటలో జరిగిన కార్యక్రమంలో మహిళా సమైక్య జెండాను ఆవిష్కరించి ఆమె మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళల పట్ల వివక్షత చూపుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టకుండా పురుషాధిక్యతలను చాటుకుంటున్న పాలకవర్గాల విధానాలపై పోరాడి మహిళా బిల్లును సాధించుకునేందుకు మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను నివారించడంలో ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అవి అమలు కాక మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరిగిపోయి మహిళల అభద్రత భావాలల్లో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయనీ మహిళలను శ్రమదోపిడికి గురవుతూ హిందూ మత ఛాదసవాదులు మహిళలను వంటింటికి పరిమితం చేయడానికి చేస్తున్న కుట్రలను సేదించి రానున్న రోజుల్లో పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మమత, నాయకులు దేవపాల సరిత, వెంకటలక్ష్మీ, మంజుల, గుణవతి, పర్వీనా, ఉపేంద్ర, సోనీ పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించనున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని బుధవారం నర్సంపేటలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త



## ఆలయ నిర్మాణానికి ఐదులక్షల విరాళం

ఖానాపురం, మార్చి 8, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, రామాలయంల ఆలయాల నిర్మాణానికి ఎర్రబెల్లి రాజు ప్రవళికలు ఐదు లక్షల నూటపదహారు రూపాయలను విరాళంగా ఇచ్చారని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న గుడికి ప్రతి ఒక్కరు కూడా తమకు తోచినంత సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ రెండు ఆలయాల నిర్మాణానికి 70లక్షల రూపాయలు అవసరమందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల పాపారావు పద్మ, తాళ్లపెల్లి స్వాతి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ శృతి పూర్ణచందర్, కమిటీ సభ్యులు కోదాటి విద్యాసాగర్‌రావు, సంపత్‌రావు, మోహన్‌రావు, వెంకటేశ్వర్‌రావు, దేవేందర్, కుమారస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా ప్రభబండ్ల ప్రదర్శన

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త



గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు దుగ్గొండి మండలం వివిధ గ్రామాల నుండి రాజకీయ ప్రభబండ్లను బుధవారం బీఆర్ఎస్ ప్రభబండిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి టెంకాయను కొట్టి ప్రారంభించారు. ప్రభబండ్లు కోలాటాలతో డప్పు చప్పుళ్లతో నృత్యాలతో గిర్నిబావి నుండి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఒడేటి తిరుపతిరెడ్డి, మొగ్గం మహేందర్, మేర్గు రాంబాబు, బండి జగన్నాథం, సింగతి రాజన్న, బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఊరటి మైపాల్‌రెడ్డి, పిండి కుమారస్వామి, మోడెం విద్యాసాగర్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, చందుగౌడ్, ధర్మారెడ్డి, తోటకూరి రాజు, శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మలపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ ప్రభబండ్లను నర్సంపేట మాజీఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొబ్బరికాయలను కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల రాజు, ఆవుల నర్సింహారెడ్డి, కొలిపాక భిక్షపతి, హింగోలి రాజేశ్వర్‌రావు, బొనగాని ఆగయ్య, గిన్నస్వామి, పాలాయి శ్రీనివాస్, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభబండ్లను డప్పు చప్పుల్లతో కోలాటాలతో నృత్యాలతో తరలి జాతరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో చల్లా నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, ఒదేలు, భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సాంబయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. గిర్నిబావిలో రాజకీయ ప్రభబండ్లతో వరంగల్ నర్సంపేటకు వెళ్లే వాహనదారులకు మూడు గంటల పాటు అంతరాయం కలిగింది. నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు చొరవతో ట్రాఫిక్‌ను మళ్లించారు. ఈ కార్యక్రమంలో సీఐలు సూర్యప్రసాద్, పులిరమేష్, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఈదునూరి వెంకటేశ్వర్లుకు సన్మానం

నెక్కొండ, మార్చి 8, ప్రభాతవార్త



ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన డా.ఈదునూరి వెంకటేశ్వర్లును ఎంఆర్‌పీఎస్ టీఎస్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి వద్దూరి కుమారస్వామి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి రవి, కానుకుర్తి శ్రీనివాస్, అల్వాల రాజుకుమార్, ఈదునూరి ఉప్పలయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎస్సీఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష**




**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంహెచ్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఎంఎంపి పార్టీ జిల్లా నాయకులు జన్ను రవి మాదిగ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్ష్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ విద్యార్థులకు పూల దండలు వేసి ప్రారంభించారు. కడియం శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి విస్మరించారని అన్నారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం పెట్టిన పరిస్థితి లేదని తెలిపారు. జిల్లా కేంద్రంలో వెంటనే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, తరగతులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీ యింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ ఎస్ఎంఎస్ హాస్టల్స్‌కి సొంత భవనాలు నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ కేశవ్ బాలేశ్వర్, సుమంత్, సందీప్, అఖిల్, యుగెందర్, నితిన్, నరేష్, ఉదయ్, రోహిత్, సాయి రాం తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం ఆధర్యంలో అవగాహనా సదస్సు

**మీ రక్షణ... మా బాధ్యత...**

**ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్**




**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి కాలేజీలో షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రత మరియు రక్షణపై గురువారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఐ మేకల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులను బట్టి మనం మారాలని, పోటీ తత్వం చాలా ఎక్కువగా ఉందని దానికి అనుగుణంగా విద్యార్థులు సామార్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని వారి కలలను సాకారం చేసే దిశలో విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని తెలిపారు. ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులు మారాలంటే అది కేవలం చదువు ద్వారానే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఆయన సూచించారు. ఆపద సమయంలో పోలీసుల హెల్ప్‌లైన్ నెంబర్ 100 కు డయల్ చేయాలని తెలిపారు. వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానమని, ఉద్యోగం చేస్తున్న దృష్ట్యా మహిళలు కొన్ని సమయాల్లో ఒంటరిగా ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకొని అందులో నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం బాలికలతో కలిసి సిఐ, ఎస్ఐ లు కరాటే మాస్టర్స్, బాలికలకు కరాటే లో ఆత్మ రక్షణ మెలకువలను సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ఐ అధ్యక్షులు మరియు చోటాఖాన్ స్పోర్ట్స్ కరాటే సెక్రటరీ స్నేహలత, మహర్షి కాలేజీ కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి, బిట్స్ ప్రిన్సిపాల్ రజనీకాంత్ విద్యార్థినీ

# ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల అభ్యున్నతి బిఎస్‌పితోనే సాధ్యం

**బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు**

**బొట్ల కార్తీక్**

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి బిఎస్‌పి తోనే సాధ్యమవుతుందని బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ అన్నారు. వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డా. ఎమ్డీ. సలీం పాషా కు ఆయన బిఎస్‌పి పార్టీ శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగ కార్తీక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇంకా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పేదరికంలోనే కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో 93 శాతం ఓట్లు ఉన్నా బహుజనులు అందరం ఆలస్యం చేయకుండా ఏకమై 2023 లో మన రాజ్యం ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బిఎస్‌పి ములుగు నియోజకవర్గ అధ్యక్షులుగా పసులాది ముఖేష్, ఎమ్డీ. సలీం కు ములుగు నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తాను అహర్నిశలు పాటుపడుతానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో పదవిని కట్టబెట్టిన బిఎస్‌పి జిల్లా నాయకత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కంటి వెలుగు ప్రోగ్రాంను ప్రారంభించిన సర్పంచ్



**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ హట్కర్ కల్పన రూప్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పరీక్షలు చేయించుకున్న వారికి కంటి సమస్య ఉంటే ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటేశ్వర్, వార్డు సభ్యులు, డాక్టర్లు, ఏఎన్ఎం శారద, ఆశావర్కర్స్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 న సర్వర్ చారిటబుల్

**ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం**

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 12 న జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో ఉదయం 9.30 గంటలకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నామని ట్రస్టు నిర్వహకురాలు, ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ తెలిపారు. చట్టాలపై అవగాహన, మహిళల సాధికారత, స్వయం సహాయక రంగాలలో రాణించడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం, మహిళలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.




## చెరుకు సుధాకర్ గౌడ్‌పై కొమటిరెడ్డి

**వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి**

**జేపిసి జిల్లా అధ్యక్షులు ముంజాల భిక్షపతి గౌడ్**



**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** డా. చెరుకు సుధాకర్ గౌడ్ పై కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని గౌడ ఐక్యవేదిక జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజాల భిక్షపతి గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరుకు సుధాకర్ గౌడ్ కుమారుడిని చంపుతానని బెదిరిస్తూ హాస్పటల్ పేల్చేస్తామని, మా అనుచరులు 100 కార్లలో తిరుగుతున్నారని అనడం దుర్మార్గపు చర్యని ఆయన తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన గౌడ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, గౌడ జేఏసీ రాష్ట్ర యూత్ నాయకులు కత్తి సాయి గౌడ్, అంతటి రమేష్ గౌడ్, పెరుమాండ్ల పున్నం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో కిశోర బాలికల ఆరోగ్యం పై అవగాహన

**విద్యార్థులు సమతుల ఆహారం తీసుకోవాలి**

**డా. చిర్ల శ్రీకాంత్**




**వెంకటాపూర్, మార్చి 9, ప్రభాతవార్త :** కిశోర బాలికలు క్రమం తప్పకుండా సమతుల ఆహారం తీసుకోవాలని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. చిర్ల శ్రీకాంత్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టాటా ప్రాజెక్టు వారి సహకారంతో కేర్ ఇండియా వారు నిర్వహించిన కిశోర బాలికల ఆరోగ్య పోషణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రచురించిన నాలుగు సూత్రాల పుస్తకంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని అన్నారు. దీనిని అరికట్టేందుకు ఐఎఫ్ఏ టాబ్లెట్లు ప్రతివారు తీసుకోవాలని, నులిపురుగుల నివారణకు ప్రతి ఆరు నెలలకోసారి అల్బెండజోల్ ట్యాబ్లెట్ తీసుకోవాలని సూచించారు. బాలికలు క్రమం తప్పకుండా సమతుల్యతా ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

## పాఠశాలలు తనిఖీచేసిన డీఈవో

**జఫర్‌గఢ్, మార్చి9 ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టపడి చదివి చదువుల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. గురువారం మండలంలోని కూనూరు ప్రాథమిక స్థాయి ఎఫ్ఎల్ఎన్‌లో విద్యార్థుల ప్రగతిలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై పలుసూచనలు సలహాలు చేశారు. పాఠశాలలో ఉదయం సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, విద్యార్థులకు అందించే స్నాక్స్, విద్యాశాఖ అందించిన అభ్యాసదీపికల గురించి ప్రీఫైనల్ పరీక్షలలో ప్రగతి అన్ని అంశాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మండలాలకు పేరు తీసుకరావాలని సూచించారు. డీఈవో వెంట మానిటరింగ్ సభ్యులు, డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, మానిటరింగ్ సభ్యులు వెంకటేశ్వర్లు, రామానుజన్, మండల నోడల్ అధికారి పర్వేజ్ పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్




**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 25వ డివిజన్లఓని నిజాంపూర, మండిబజార్, ఇంతేజార్‌గంజ్ పాఠశాల వద్ద కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువాసం స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శిరీషా- శ్రీమాన్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్యంతో పాటు కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ.కే.మృదుల, పీఎంవోవో మేఘనసాయి, డీఈవో స్వాతి, సూపర్వైజర్ మసూధ్‌అలీ, ఏఎన్ఎం శోభ, సీకేఎం స్టాఫ్, ఆశా వర్కర్లకు, రిసోర్స్ పర్సన్(ఆర్‌పీ) బీఆర్ఎస్ నాయకులు, జన్నుశ్యామ్, పప్పుల మంజుల, జన్ను సుమియన్, సిరిసిల్ల శ్రీను, జన్ను రవి, జన్ను కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పాపిశెట్టి శ్రీధర్

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 09:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శ్రీ ఎర్రగట్టు గుట్ట ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో సందర్బంగా స్థానిక 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కవిత జ్యోతి పాపిశెట్టి శ్రీధర్, డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌లు కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ చింతల లక్ష్మన్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రదాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరెపల్లి స్రుజన శ్రావణ్, దేశిని భారత్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు సేఫ్టీ నియమాలు తప్పకుండా పాటించాలి

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 09:**

వృత్తిలో భాగంగా జీవనోపాదికి వచ్చిపోయే క్రమంలో రోడ్డు సేఫ్టీ నియమాలు తప్పకుండా పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. శుక్రవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి పని చేస్తున్న కార్మికులను ఎధ్యోగులను కలిసి రోడ్డు భద్రత అవగాహనలో బాగంగా సూపర్ స్పెషాలిటీ హస్పిట్ నుండి ఎంజిఎం కూడలి మీధుగా తిరిగి హాస్పిటల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై డ్యూటీకి వచ్చి పోయే క్రమంలో వాహన దారులు లైసెన్స్, హెల్మెట్ సీట్ బెల్ట్ సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి సంఘటనలు జరిగినా ఇన్సూరెన్స్‌లు క్లైం చేసుకోవచ్చని ప్రమాధాలనుండి కాపాడు కోవచ్చని అర్ధికంగా వెసులు బాటు కలిచే అవకాశం ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జరగరాని సంఘటనలు ప్రమాధాలు జరిగితే ఓ నిండు ప్రాణం కోల్పోతాం లేదా ఓ




నిండు ప్రాణం తీసిన వారం అవుతామని మన కుటుంబాలను రోడ్డున పడేసిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఎస్సై సిలువేరు డెవిడ్, ఆర్ఎస్ఐలు పూర్ణ చందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, ఎల్అండ్‌టి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రాజెక్ట్ మెనేజర్ తమిల పవన్, ఎనివిరోన్మెంట్ అండ్ సేఫ్టీ ఇంచార్జి సత్యనారాయణ రెడ్డి తదితర సిబ్బంధి పాల్గొన్నారు.


# క్రికెట్ ఫైనల్‌లో విన్నర్‌గా రఘునాథపల్లి టీం..

## రన్నర్‌గా మీదికొండ టీం..

## విజేతలకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్యే

**చిల్పూర్, మార్చి9 ప్రభాతవార్త :**

మండలంలోని మల్కాపూర్ గ్రామంలో డా.రాజన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విన్నర్, రన్నర్‌లకు బహుమతులను అందచేశారు. ఈసందర్భంగా జరిగిన టోర్నమెంట్‌లో విన్నర్ టీంగా రఘునాథపల్లి టీం కు రూ.30వేల నగదును ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా అందచేయగా, రన్నర్ టీమ్‌గా మీదికొండకు చెందిన టీమ్ నిలిచి వీరికి రూ.15వేలు నగదును ఎమ్మెల్యే రాజయ్య అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ యువతలో దాగివున్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్రీడాపోటీలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత బాలరాజు, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లిశ్రీధర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ బాలరాజు, రంజిత్‌రెడ్డి, జడ్పీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామస్థాయిలో అభివృద్ధిపనులపై అదనపు కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో గ్రామస్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే పల్లెప్రకృతివనం, మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, వైకుంతధామాలు తదితర అభివృద్ధి పనులను ప్రవేశపెట్టిందని, వాటియొక్క మెయింటెనెన్స్ క్రమం తప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై బాధ్యత ఉందన్నారు. గ్రామాల్లో మార్చి నాటికి ఇంటిపన్నులు, నల్లాపన్నులు లక్ష్యం పూర్తి చేయాలని గ్రామంలో ఎల్ఈడీ బల్బులు బిగింపు పూర్తి చేయాలని అన్నారు. తద్వారా గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా పుంజుకుంటుందన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, డీఎల్‌పీఓలు, ఎంపీవోలు, గ్రామకార్యదర్శులు, వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన గౌడసంఘం నాయకులు



**కొడకండ్ల, మార్చి9 ప్రభాతవార్త :**

ఈనెల 12న ఆదివారం మండలకేంద్రంలో బహుజన వీరుడు సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, మాజీఎమ్మెల్యే నెమురుగొమ్ముల సుధాకర్‌రావులను మర్యాదపూర్వకంగా గౌడసంఘం నాయకులు కలిసారు. మంత్రిని హైదరాబాద్‌లోని మినిస్టర్స్ నివాసంలో కలిసి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావులకు గౌడసంఘం తరుపున ధన్యవాదాలు తెలియచేశారు.

# జిల్లాలో నలుగురు సీఐలు బదిలీ

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 9, ప్రభాతవార్త:**

జిల్లాలో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో ఎస్‌హెచ్‌వోలుగా విధులు నిర్వహిస్తున్న నలుగురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ శ్శాఖ నుండి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఖమ్మం వన్‌టౌన్ సీఐ ఎన్ చిల్లిబాబు, త్రీటౌన్ సీఐ పి సర్వయ్య, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ సీఐ జె రామకృష్ణ, ఖమ్మం రూరల్ సీఐ ఎం శ్రీనివాస్‌లను హైదరాబాదులోని ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరి స్థానాల్లో కొత్తగూడెం డీఎస్‌బీ 1సీఐగా విధులు నిర్వహిస్తున్న నటి స్వామి, ఖమ్మం వన్ టౌన్ సీఐగా, కొత్తగూడెం వన్‌టౌన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న బత్తుల సత్యనారాయణను ఖమ్మం త్రీటౌన్ సీఐగా, నిజామాబాద్ సీఎస్‌బీ 2 సీఐగా విధులు నిర్వహిస్తున్న టీ శ్రీహరిని ఖమ్మం అర్బన్ సీఐగా,భూపాలపల్లి సీఐగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ రాజిరెడ్డిని ఖమ్మం రూరల్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు మరో 2రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు.




# సమస్యగా మారిన సాకరాసి కుంట రోడ్డు నిర్మాణం


టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 09:**
వరంగల్ తూర్పులోని అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని సాకరాసికుంట రోడ్డు మరమ్మతుల నిర్మాణంలో అధికారులు అధికార ప్రజాప్రతి నిధులు నిర్లక్ష్యంతో లేని సమస్యలను కల్పించారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు. శుక్రవారం సాకరాశి కుంట నాలా నిర్మాణ క్రమంలో జ ర ు గ ు త ు న్న అలసత్వంతో రోడ్లపై బొందలు నీళ్లు నిలిచి కుంటగా మారడంతో స్థానిక నాయకులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ అండర్ రైల్వేగేట్ ప్రాంత వాసులు వచ్చిపోయే ప్రధాన రహాదారి సాకరాసి కుంట ఒక్కటేనని అలాంటి రహదారి మరమ్మతు నిర్మాణం నెలలకోద్దీ అయ్యే సరికి ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. నిత్యం ఈ రోడ్డును గుమస్థాలు, హమాలీలు, లేబర్ కార్మికులు, విధ్యార్థులు, ఉధ్యోగులు వ్యాపార వాణిజ్య ఇతర ప్రజలు రోజు సుమారు లక్ష వరకు ప్రజలు రాక పోకలు కొనసాగిస్తారని అలంటి వారికి ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. గతంలో కూడా ఇదే స్థలంలో నాళాను తవ్వి వదిలేశారని అప్పుడూ కొన్నినెలలుగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇదే దారిన వెల్తూ కూడా కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందని కాదని అన్నారు. ఒక కార్పోరేటర్ కు ఎమ్మెల్యేకు తెలియకుండా జాతీయ రహధారిని తవ్వి కొన్ని నెలల తర్వాత పూడ్చుడం సిగ్గుచేటని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే వెంటనే స్పందించి సాకరాసి కుంట నాళా మరమ్మతు నిర్మాణం పనులు పూర్తి చేయాలని లేకుంటే టిడిపి ఆధ్వర్యంలో నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శిరబోయిన రాజు, కానరాతి రాజు, శ్రీకాంత్, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కి ఒంటిమామిడిపల్లి విద్యార్థుల ఎంపిక



**ఐనవోలు,మార్చి09,ప్రభాతవార్త**
నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కి ఒంటిమామిడిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్ధిని,విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్ఎంసి చైర్మన్ పొన్నాల రాజు గురువారం తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంకు సంబంధించి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ రాత పరీక్షల్లో విద్యార్థులు ఎస్.శివాని, ఆర్.కౌశిక్, జి.రితిష్, ఆర్.వరుణ ్, పి.సా ్వతిముత్యం, ఎం.పార్ధు, ఎండి రెజ్వానా అత్యంత ప్రతిభ కనబర్చి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం ఆరోగ్యమ్మ, ఉపాధ్యాయుల బృందం,ఎస్ఎంసి కమిటీ, తల్లిదండ్రులు అభినందించారు. హన్మకొండ జిల్లా వ్యాప్తంగా 45మంది ఎంపిక కాగా అందులో ఏడుగురు విదా ్యర్థులు ఒంటిమామిడిపల్లి పాఠశాలకు చెందిన వారు కావడం విశేషం.

# నగరంలో రోజు తాగునీరు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ ప్రావీణ్య



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
రాష్ట్ర పురపాలక ఐటీశాఖ మంత్రి కేటీఆర్ నిర్ధేశించిన విధంగా త్రాగునీటి సరఫరాలో సమస్యలను అధిగమించి రోజు నీటి సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ ప్రావీణ్యలు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వారు 36, 20, 25, 27, 28, 34, 37, 39, 42 డివిజన్ల కార్పొరేట్లు, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర రిటైర్డ్ సీఈ రవికుమార్‌లతో కలిసి త్రాగునీటి సరఫరా సమస్యలు, వచ్చే వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా చేపట్టాల్సిన చర్యలపై డివిజన్ల వారిగా ఆయా కార్పొరేటర్లతో నేరుగా సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ మహానగర ప్రజలకు ప్రతి రోజు త్రాగునీరు అందించుటకు నీటి సరఫరాలో ఎదురయ్యే సాంకేతికపరమైన సమస్యలను అధిగమించుటకు నియమించిన నిపుణులు రవికుమార్ సహకారంతో మహానగరంలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా ప్రతి రోజు జరిగేలా, వాల్వేలు లేకేజీలు, పైప్‌లైన్ల తక్కువ ప్రెషర్ గల ప్రాంతాలు, తగినంత నీటి సరఫరా జరగని ప్రాంతాలను గుర్తించి నీటి సమస్యను పరిష్కరించ్నునట్లు తెలిపారు. 9వ డివిజన్ కార్పొరేటర్లు తెలిపిన సమస్యలను పరిష్కరించుటకు మిషన్ భగీరథ బల్దియా అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమ్మర్ ఆక్షన్ ప్లాన్‌లో భాగంగా అధిక వాటర్ ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేస్తూ త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడడం జరుగుతుందని, ప్రతి రోజు 45 నిమిషాలు అన్ని ప్రాంతాలకు, గృహాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంత్రి కేటీఆర్ న్యాక్ ద్వారా 125 మంది సిబ్బందిని త్వరలో నియమించడం ద్వారా నీటి సరఫరాల్లో నిర్వాహణ సమస్యలు తీరుతాయన్నారు. వాటర్ ట్యాంకులను పూర్తిగా నింపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలనీల్లో త్రాగునీటి సమస్య వేసవిలో ఎక్కువయ్యే ప్రమాధముందని, ఆయా సమస్యాత్మక ప్రాంతాల్లో నీటి ఎద్దడి లేకుండా అధిక ట్యాంకర్ల ద్వారా నీరందించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైపులైన్ ఏర్పాటుకు తక్షణమే ప్రతిపాదించాలన్నారు. నగరంలోని 66 డివిజన్లలో నీటి సరఫరా తీరును స్థానిక ఏఈలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, రిటైర్డ్ ఎస్ఈ రవికుమార్, కార్పొరేట్లు, ఈఈలు, శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు రవికిరణ్, నరేందర్, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణ, వంశీ, ఏఈలు సతీష్, హాబీబ్ మూజామిల్, లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు మొక్కిన కోర్కోలు తీర్చే మహంకాళిదేవి అమ్మవారు



**ఖిలా వరంగల్,మార్చి09,ప్రభాతవార్త:**
భక్తులు కోరుకున్న కొర్కెలు తీర్చే మహంకాళి అమ్మవారు అని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం 42వ డివిజన్‌లోని రంగశాయిపేట మహంకాళిదేవి ఆలయంలో నిర్వహించిన బోనాలు, పట్నాల జాతరలో ఆమె పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గుండు చందనపూర్ణచందర్, దేవాలయ చైర్మన్ పాకల చక్రపాణి, వైస్‌చైర్మన్ పాకాల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి పాకాల మనోహరరావు, ప్రభాకర్,జీవన్,నాగరాజు, చొక్కారావు,డాక్టర్ పోతుదర్శనం, రమేష్, చందర్, కృష్ణ,వేణు భక్తులు పాల్గొన్నారు.

# భాహుపేటలో అంబేడ్కర్ విగ్రహ ప్రితిష్ట ఆగదు

## తెలంగాణ అంబేడ్కర్ సంఘం నాయకులు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 09:**
మండల కేంద్రంలోని భాహుపేట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ప్రితిష్ట ఆగదని తెలంగాణ అంబేడ్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సన్న అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అన్ని వర్గాలకు సంభందించిన మహా నీయుడని కొందరి వ్యక్తులు వ్యతిరేకించినంత మాత్రాన ఆగదని ప్రజాభీష్టం మేరకే అంబేడ్కర్ విగ్రహం ప్రతిష్ఠ జరుగుతుందని అన్నారు. అంబేడ్కర్ విషయంలో రాజకీయాలు చేయడం సరైన పద్దతి కాదని అలాంటి ప్రయత్నాలు మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు మేకల చేరాలు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూముల సదానందం, పి.ఎల్లయ్య, బాహుపేట సర్పంచ్ దాట్ల రాము, బహుజన పమాజ్‌వాది పార్టీ భీమదేవరపల్లి అధ్యక్షులు తాడూరి చిరంజీవి, మాజీ సర్పంచ్ మర్రి సురేంధర్, బాడిష సంపత్, బందెల రాంచందర్, దాట్ల రవిందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ధర్మాసాగర్ నార్త్,సౌత్ కెనాల్ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 09:**
ధర్మాసాగర్ మండల కేంద్రంలోని చెక్ డ్యాం నుండి నార్త్, సౌత్ కెనాల్ నీటిని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఈ కెనాల్ వాటర్‌తో స్థానిక మండల రైతులకు పంట పోలాలకు నీళ్లు అందుతాయని, అందుకే రైతులు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పంటలను కాపాడు కోవడంతో పాటు నీటి లభ్యతను అనుసరించి కాజీపేట, ఐనవోలు హసన్‌పర్తి, వర్ధన్నపేట, మండలాల రైతులు ప్రతి నీటి బోట్టును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సొసైటి చైర్మన్‌లు రైతు బంధు కోఆర్డినేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఖాజాబకాష్

**సారపాక, ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పెద్ద మసీదులో ముస్లిం మైనార్టీల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్ పాషా ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్‌ఖాన్ పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్లిం మైనార్టీల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులుగా ఖాజా బకాష్‌ను నియమించి నియామిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా మట్లాడుతూ.. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు మహమ్మద్ ఖాన్‌కి, యాకుబ్ పాషాకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని, ముస్లిం మైనార్లీలు రాజకీయంగా, విద్య పరంగా, ఉద్యోగ పరంగా, ఆర్ధికంగా అన్ని రంగాల్లోనూ వెనుకడి ఉన్నారు. ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



జనగామ వార్త

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

పాలకుర్తి, మార్చి8 (ప్రభాతవార్త) :
మండలకేంద్రానికి చెందిన గాదెపాక ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు చిదురాల శ్రీనివాస్, గ్రామపంచాయతీ వార్డుసభ్యుడు హన్మంతరావుల సహకారంతో కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, వార్డుసభ్యుడు హన్మంతరావు, యాకన్న కుటుంబ సభ్యులు గాదెపాక సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవనం పనుల ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి8 (ప్రభాతవార్త) :



మండలంలోని తాటికొండ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటిచేసి మహిళల వార్డుసభ్యులను, మహిళ కోఆప్షన్ సభ్యులను, మహిళా పారిశుధ్య కార్మికులను, ఆశ వర్కర్లను, అంగన్‌వాడీ టీచర్లను, మహిళా సంఘాల వివోఏలను కార్యదర్శి, కోశాధికారులను శాలువాలతో సన్మానించారు. అనంతరం గతంలో మహిళ సంఘాలకు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామసర్పంచ్ చల్ల ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి దంపతులు మహిళా సంఘాల భవన నిర్మాణం పనులు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ఇంటికి వెలుగు తెస్తుందని కావున ఆడపిల్లలను చదివించాలని వారు ఉన్నతస్థానాలకు చేరేలా కృషిచేయాలని మహిళలకు విజ్ఞప్తిచేశారు. ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రేణుక, దామెర ఉపేంద్ర, బర్మారాజయ్య, ఎడమ లావణ్య, బేతి మంజుల, మల్లేశం, పొన్నం శ్రీనివాస్, ఎండి.సలీం, పోకల నరేష్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె, మట్టెలు అందించిన ముక్కెర

జనగామ రూరల్, మార్చి8 (ప్రభాతవార్త) :
జనగామ మండలం పెంబర్తి గ్రామానికిచెందిన పేదింటి ఆడబిడ్డ బూర్గుల భవిత పెళ్లికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సామాజిక సేవకులు ముక్కెరతిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పుస్తె,మట్టెలు విరాళంగా అందించారు. పుస్తెమట్టెలను బీజేపీ నాయకులు పేదింటి ఆడబిడ్డ భవితకు అందచేశారు. ఈసందర్భంగా భవిత మాట్లాడుతూ పుస్తె, మట్టెలు విరాళంగా అందించిన ముక్కెర తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జనగామ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల మధు, మండల కార్యదర్శి గుండారాజు, పెంబర్తి బీజేపీ బూత్ అధ్యక్షులు బండ మల్లికార్జున్, బండ శ్రీనివాస్, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు చింతపండు వెంకటేష్, నాయకులు గొలనుకొండ శ్రీను, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి8 (ప్రభాతవార్త) :
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో అలాగే ఇప్పగూడెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల్లో నిగూఢంగా ఉండి చెప్పుకోలేని సమస్యలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రతీ మంగళవారం మహిళలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మధుమేహం, థైరాయిడ్, రక్తపోటు, రొమ్ము,గర్భాశయ క్యాన్సర్, పోషకాహార లోపంతో వచ్చే సమస్యలను పరీక్షించడం జరుగుతుందన్నారు. పైసా ఖర్చులేకుండా 57రకాల పరీక్షలు చేయడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



అనంతరం ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో డా.సుధీర్ మాట్లాడుతూ ప్రతీ మంగళవారం నిర్వహించే పరీక్షలలో స్థానికంగా నిర్ధారించిన సమస్యలను పైస్థాయికి పంపించి వారికి సలహాలు, సూచనలతోపాటు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ వైద్యాధికారి డా.ప్రణీతను, సీనియర్ ఏఎన్ఎం సునీత లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఎంపీటీసీ గండి విజయలక్ష్మీ, జిల్లానాయకులు అజయ్‌రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.సుధా సుగుణాకర్‌రాజు, ప్రోగ్రాం ఆఫీసర్ డా.రవీందర్, డా.అశోక్‌కుమార్, డా.భాస్కర్, వైద్యాధికారి డా.సంధ్యా, డా.ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు.

# మహిళలకు అన్నిరంగాల్లో పెద్దపీట వేస్తున్న కేసీఆర్



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి8 (ప్రభాతవార్త) :
మహిళలకు అన్నిరంగాల్లో సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ టి.సురేష్ కుమార్ అధ్యక్షతన వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని మహిళలకోసం కళ్యాణలక్ష్మీ, కేసీఆర్‌కిట్టు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారని విద్యాపరంగా రాజకీయపరంగా ముందంజలో ఉన్నారని, రాష్ట్రంలో67శాతం ఆడపిల్లలు చదువుతున్నారని అన్నారు. ఈనెల 9నుంచి డబుల్‌బెడ్ రూం ఇండ్లకోసం మహిళల పేరుమీద సొంతస్థలం ఉంటే 3లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు వందకోట్లకు పైగా వడ్డీలేని రుణాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. డివిజన్‌కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాలను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా వడ్డీలేని రుణాల చెక్కులను మహిళ సంఘాల వారికి అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్‌చైర్మన్ గుజ్జరిరాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయుటీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, మార్చి8 (ప్రభాతవార్త) :
ఆడ, మగ అని వివక్ష చూపకుండా ఆడపిల్లలకు మగవారితో సమానంగా విద్యలో అవకాశాలు కల్పించాలని జీసీడీవో గౌసియా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఆర్‌టీయుటీఎస్ జనగామ మండలశాఖ మహిళా అధ్యక్షురాలు కొప్పుల ఉమాదేవి ఆధ్వర్యంలో బుధవారం ఓంసాయి వేడుకల మందిరంలో నిర్వహించిన మహిళా సదస్సుకు జనగామ జిల్లా బాలికా, శిశుసంరక్షణ అధికారిని గౌసియా, జనగామ మండల అధికారి భగవాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు నల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జీసీడీవో గౌసియా మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడ మగ అని వివక్ష చూపకుండా ఆడపిల్లలకు మగవారితో సమానంగా విద్యలో అవకాశాలు



కల్పించాలన్నారు. ఆడపిల్ల అంటే అక్కడి పిల్ల అని ఏరోజైనా అత్తగారింటికి పోయేదే కదా అని ఆలోచించవద్దని, ఆడవారు అన్నిరంగాల్లో మగవారితో సమానంగా దూసుకవెళ్లే సత్తా సామర్థ్యం వారికి ఉందన్నారు. నల్లవిష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి అనుగుణంగా తల్లిదండ్రులు మానసిక ప్రవర్తనలో మార్పురావాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయుటీఎస్ సంఘం మహిళల ఆడపడుచులుగా భావించి వారికి అనేక సౌకర్యాలు కల్పించిందన్నారు. ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో వంటగదికే పరిమితం చేయబడిన మహిళ నేడు అంతరిక్షానికి చేరుకునే స్థాయికి ఎదగడం ఆనంద దాయకం అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జలీల్, రాష్ట్ర బాధ్యులు గయని విజయశ్రీ, స్వప్న, అన్నపూర్ణ, ఉమాదేవి, మాధవిలత, హరిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తిరుమలనాథుని బ్రహ్మోత్సవాలు

**- చివరి రోజు చక్రస్నానం**

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి8 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రం లోని శ్రీ తిరుమలనాథ ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా చివరి రోజైన బుధవారం వేదపండితులైన కలకోట రామానుజాచార్యులు, రామాచార్యులు, శేషాచార్యుల వేదమంత్రాలతో ఉదయం 9 గంటలకు లక్ష్మీనారాయణ యాగం, మధ్యాహ్నం 11గంటలకు మహా పూర్ణాహుతి, 12గంటలకు లక్ష్మీ అమ్మవారికి 108కళశాలతో మహా అభిషేకం జరిపారు. 2గంటలకు చక్రస్నానం కార్యక్రమం తీర్థప్రసాద వితరణ, రాత్రి 7గంటలకు పుష్ప యాగం, కంకణ విసర్జన, మహా దాశీర్వచనం, 12రకాల ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యం, ద్వాదశ ఆరాధన, సప్తావరణము, చివరగా స్వామివారి పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కలశాల పూజను, చక్రస్నాన ఘట్టాన్ని కన్నులారా వీక్షించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కలకోట రంగాచారి, యాగశాల నిర్మాణ దాత, ప్రముఖ వానయపార వేత్త గన్ను శ్రీను దంపతులు, వార్డు సభ్యులు కుంభం నరేందర్ దంపతులు, వాసవిక్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తెల్లాకుల రామకృష్ణ, కమిటీ సభ్యులు మహంకాళి రవీందర్, పాలకుర్తి సోమశేఖర్, గన్ను రమేష్, యాద శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



# అన్నిరంగాల్లోనూ మహిళలు ముందుండాలి



**పాలకుర్తి, మార్చి8 ప్రభాతవార్త :**

అన్నిరంగాల్లో మహిళలు ముందుండాలని గ్రామ సర్పంచ్ వి.యా కాంతరావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డీటీఎఫ్ ఉపాధ్యాయసంఘం అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకు అందరికి శాలువాలు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్, ఐప్వా రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత, ఏఐసీసీటీయు రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్, గ్రామ రైతు కోఆర్డినేటర్ కత్తుల యాకయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వం చారి, కారోబార్ పూజారి సమ్మయ్య, ఏఎన్ఎంలు మంజులా రాణి, స్రవంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మల, గీత, యాకలక్ష్మి, సుజాత, రాజేశ్వరి, ప్రజాసంఘాల నాయకులు, జీడిసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**జఫర్‌గడ్, మార్చి8 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని స్థానిక ఆర్యవైశ్య సంఘం హాలులో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరైన ఆర్యవైశ్య మహిళలనుద్దేశించి అంచూరి కమల మాట్లాడుతూ మహిళలందరూ చదువుకున్న వారైతే క్రమశిక్షణ కలిగిన సమాజం తయారవుతుందన్నారు. మహిళలు అన్నిరంగాలలో అడుగిడి తమదంటూ ముద్ర వేయాలని కోరారు. అనంతరం కేక్ కట్‌చేశారు. అదేవిధంగా జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో పనిచేస్తున్న మహిలా ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో మహేందర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ర్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యెర్రెట్టల గుట్ట నుండి సడాలమ్మ రాక

**-ఎదుర్కోలుతో స్వాతగం పలికిన నాగులమ్మ ప్రతిరూప జెండాలు**

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



మంగపేట మండలం, వాగొడ్డుగూడెం గ్రామ పంచాయితి పరిధిలో గల లక్ష్మినర్సాపూర్ గ్రామంలో రెండవ రోజు జాతరలో భాగంగా గోవింద రావుపేట



మండలం చల్వాయి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవర పూజారులు బొనతల సాగర్, నాయుడు పోచాలు శ్రీ నాగులమ్మ ఆలయానికి డోలు వాయిద్యాల నడుమ తీసుకువచ్చారు. అనంతరం సడాలమ్మ పూజారులు యెర్రెట్టల గుట్ట వద్ద పూజారులు పూజలు చేసి సడలమ్మను తీసుకువస్తు కన్నాయిగూడెం గ్రామం వద్ద శ్రీ నాగులమ్మ దేవత ప్రతిరూపంగా భావించే జెండాలతో ఎదుర్కోలు జరిపి సడలమ్మ గద్దెల మీద ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి, బాడిశ నాగరమేష్, పూజారులు బాడిశ నవీన్, కొమరం ధనలక్షి, కొమరం పాపారావు, ఇర్ప నాగలక్ష్మి, వడ్డేలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క, మయబోయిన శివ, కుర్సం నరేష్, కారం రాజేష్, సోడి శివనాగేశ్వరి, చౌలం భవాని, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ, కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క, కారం సుభలక్ష్మి, కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, కొమరం మాధవరావు, కోర్స నర్సింగరావు, మడకం రాజేశ్వర్‌రావు, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులతో పాటు ఈ ఎదుర్కోలు వేడుకలను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## మహిళా గిరిజన డిగ్రీ కళాశాలలోఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**జనగామ రూరల్, మార్చి8 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట మహిళా గిరిజన డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో అధ్యాపకురాళ్లకు వివిధ క్రీడలను నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన క్రీడలలో కళాశాల ప్రిన్సిపాల్ డాకటర్ ఎం.హరిప్రియ, వైస్‌ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకల్ప ఆర్గనైజేషన్‌వారు, కల్నల్ డా.భిక్షపతి, జనగామ ఎస్ఐ రఘుపతి, మున్సిపల్ కౌన్సిలర్, డిస్ట్రిక్ హ్యూమన్‌రైట్స్ చైర్మన్ అనిత, సఖిసెంటర్ పవిత్ర, జానపద గాయకులు మౌనిక, కోలాటం స్పెషలిస్ట్ సుగుణ తదితరులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాలలో సన్మానం చేశారు.

## ప్రాణం తీసిన రోడ్డు ప్రమాదం ...!!

**-తాడ్వాయి సమీపంలో లారీని ఢీ కొట్టిన బైకు**

**-తీవ్రగాయాలైన క్షతగాత్రుడిని వరంగల్ తరలింపు**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**



కుటుంబపోషణ కోసం ఉద్యోగం చేస్తున్న ఒక పంచాయతీ సెక్రటరి తాడ్వాయి సమీపంలోని లారీని బైకు ఢీ కొట్టిన సంఘటనలో మధ్యాహ్నం మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులు తెలిపిన ప్రకారం వివరాలు ... తాడ్వాయి నుండి ప్రతిరోజు బైకుపై బండి గురుమూర్తి అనే వ్యక్తి మంగపేట మండలం బుచ్చంపేటలో ఉద్యోగానికి వెళ్తున్నాడు. ఇటీవలనే పంచాయతీ సెక్రటరి ఉద్యోగం రావడంతో తాడ్వాయి నుండి బైకుపై అప్ అండ్ డౌన్ చేస్తున్నాడు. ఉదయం వెళ్ళి విధులు నిర్వహించి సాయంత్రం 6.30 గంటలకు తాడ్వాయి చేరుకునేది. ఈ క్రమంలోనే గురుమూర్తి గురువారం ఉదయం బుచ్చంపేట వెళ్ళేందుకు తాడ్వాయిలో బైకుపై బయలుదేరాడు. తాడ్వాయి దాటగానే వేగంగా వెళ్తున్న మోటార్ బైకు ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. తలకు బలమైన గాయాలు తగలడంతో స్పృహ కోల్పోయాడు. రోడ్డు వెంట వెళ్తున్న ప్రయాణికులు గమనించి తాడ్వాయిలోని కుటుంబసభ్యులకు సమాచారం తెలిపారు. వరంగల్ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలోనే మృతిచెందాడు. ఇతని భార్య తాడ్వాయిలోని కస్తూరిభా హై స్కూల్‌లో ఇంచార్జ్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తుంది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి మరణంతో ఆ ఇద్దరు పసిపిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. భర్త మరణంతో భార్య పుష్పలత గుండె పగిలే విధంగా రోధించసాగింది. గురుమూర్తి మృతితో తాడ్వాయి, ఇంద్రానగరం గ్రామాలలో విషాదచాయలు చోటుచేసుకున్నాయి. మృతుడు అందరితో కలిసి మెలిసి ఉండేవాడని, భార్యభర్తలు కలిసి ఉండడం జీర్ణించుకోలేని దేవుడు రోడ్డు ప్రమాద రూపంలో యముడై కాటు వేశాడని గ్రామస్తులు తమ ఆవేదనను వెలుబుచ్చారు.

## ములుగు ఎంపీపీకి ఘనంగా సన్మానం

**ములుగు, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌ను పీఆర్టీయుటిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. డీఈఓ జి. పాణిని, పీఆర్టీయు సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దేవులపల్లి సత్యనారాయణ, వేం యాకూబ్ రెడ్డి, నాయకులు సానికొమ్ము ముకుందరెడ్డి, అన్నపూర్ణ, విజయమ్మ, రమాదేవిలతో పాటు మహిళా టీచర్లు సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో బలపడాలని, గౌరవంగా బ్రతకాలని, మహిళల ముఖాల్లో చిరునవ్వులు పూయాలని ఆమె అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంభన పెందాలని, స్వయం కృషితో అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ తెలిపారు.

# దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది

**-బాలల సంక్షేమ సమితి**

**చైర్మన్ అన్నమనేని**

*భూపాలపల్లి రూరల్, మార్చి 9, (ప్రభాతవార్త*




నెహ్రూ యువకేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లి ఆధ్వర్యంలో నైబర్హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జి20 దేశాలు, పర్యావరణ పరిరక్షణ, యువతలో సామాజిక సమస్యల పట్ల అవగాహన అనే అంశాలపైన యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్ రావు హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే అతి ఎక్కువగా యువత దేశంలో ఉందని, యువత సామాజిక ప్రపంచక విషయాలపై దృష్టి సారిస్తే అన్ని రంగాల్లో దేశంలో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, ముఖ్యంగా యువతులు సమయ స్ఫూర్తిగా ఉండాలని పురుషులతో పాటె అన్ని రంగాల్లో ముందకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హన్మకొండ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.మధుసూదన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.సంధ్య, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రమేష్, నెహ్రూ యువకేంద్ర సూపరిండెంట్ బి.దేవిలాల్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, కళశాల సిబ్బంది, యువతీ, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వేసవిలో తాగునీరుకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-జిల్లా పరిషత్‌లో మండల సర్వసభ్య సమావేశం**

*భూపాలపల్లి రూరల్, మార్చి 9, (ప్రభాతవార్త*




వేసవిలో త్రాగునీరుకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి మండల లావణ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే గండ్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో భాగంగా వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, వైద్య ఆరోగ్యం, మిషన్ భగీరథ తదితర శాఖలపై కులంకుశంగా చర్చించారు. ఆయా శాఖల పనిచేసే అధికారుల తీరుపై పలువురు సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేసి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గత వేసవి కాలంలలో చేపట్టిన ఉపాధి హామీ బిల్లులు ఇంకా రావడం లేదని పలువురు సర్పంచ్‌లు అధికారులపై మండిపడ్డారు. 15రోజుల్లో బిల్లులు క్లియర్ చేయాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ అనిలన కుమార్‌తో పాటు ఎంపిటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముగ్గురు సిఐలకు స్థానచలనం

*భూపాలపల్లి రూరల్, మార్చి 9, (ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ముగ్గురు సిఐలకు స్థానచలనం జరిగింది. ఈమేరకు మల్లికార్జున్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి సిఐగా పని చేస్తున్న సిహెచ్ రాజిరెడ్డి ఖమ్మం రూరల్‌కు బదిలీ అయ్యారు. అలాగే చిట్యాల సిఐగా పని చేస్తున్న పలి వెంకట్‌కు భూపాలపల్లి సిసిఎస్ సిఐగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న వేణుచందర్‌కు పోస్టింగ్ ఇచ్చారు. అలాగే సిసిఎస్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ వాసుదేవరావును చెన్నూరు టౌన్ ఠాణాకు బదిలీ చేశారు.

## కాటారం ఎంపిడిఓగా శంకర్ నాయక్

*కాటారం, మార్చి 9, (ప్రభాతవార్త*



కాటారం యంపిడిఓగా మాలోత్ శంకర్ నాయక్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మహాముత్తారంకు బదిలీ అయ్యారు. అదేవిధంగా మహాముత్తారం యంపిడిఓగా విధులు నిర్వర్తించిన ఏలేశ్వరం రవీంద్రనాథ్ మహాదేవపూర్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు వారు గురువారం ఆయా మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.

## యువతకు ఆదర్శంగా డబ్ల్యూబీజీ యూత్

**- దివ్యాంగుల వివాహానికి రూ.20 వేలు ఆర్థిక సాయం**

*కొత్తగూడెం, మార్చి 9 - (ప్రభాతవార్త:*

విధి వెక్కిరించినా వీధిలో ఉన్న యువత తాము ఉన్నామంటూ ఆ యువతి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు రైటర్‌బస్తీ గొల్లగూడెం యూత్.... పట్టణంలోని రైటర్‌బస్తీ గొల్లగూడెంకు చెందిన దివ్యాంగురాలు సోని వివాహం సందర్భంగా గురువారం రూ.20 వేలు విలువ చేసే వాషింగ్ మెషిన్, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్‌ను అందజేశారు. దోర్నకల్‌కు చెందిన దివ్యాంగుడు శ్రీనుతో సోనీ వివాహం జరిగింది. పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించి యువత బాటటగా నిలిచారు. సభ్యులు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళాశక్తి అవార్డు కార్యక్రమం

*కొత్తగూడెం టౌన్, మార్చి 9 - (ప్రభాతవార్త:*

డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన మహిళా శక్తి అవార్డు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు అన్నారు. ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని, స్త్రీ లేకపోతే ఈసృష్టిలో జీవం లేదని అన్నారు. స్థానిక మహిళా కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీపిక, సంధ్యా, కవిత, లక్ష్మీ, సునీత పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టీనగర్‌లో అక్రమంగా నిలువ ఉంచిన 80 క్వింటాళ్ల పీడీఎస్ రేషన్ బియ్యం నిల్వ చేసి ఉన్నాయని విశ్వసనీయ సమాచారం మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ సీ.ఐ వేణు చందర్ ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ వెంకటేనారాయణ, విజయ సిబ్బందితో కలిసి పేదలకు చెందాల్సిన పీడీఎస్ రేషన్ బియ్యం పట్టుకుని సంబంధిత అధికారులకు అప్పగించారు. వివరాలలోకి వెళితే .. బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ప్రభాకర్‌రావు కొతకాలంగా ప్రజల దగ్గర తక్కువ రేటుకు రేషన్ బియ్యం కొని ఎక్కువ రేటుకు అమ్ముకుని నయా దందాకి పాల్పడుతున్నారని, రేషన్ బియ్యం నూకలుగా చేయడం కోసం ఏకంగా మిషన్‌ను కొనుగోలు చేసి ప్రజల దగ్గర సేకరించిన బియ్యం మొత్తం అక్కడికి చేర్చి నూకలుగా చేసి సరిహద్దులు దాటిస్తూ లాభాలు ఆర్జిస్తున్నాడని అధికారుల విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. పట్టుకున్న పీడీఎస్ రేషన్ బియ్యాన్ని, మిషిన్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏఎస్పీ పారితోష్‌పంకజ్

*భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త:*

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ గురువారం భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్‌లు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవ్వరైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భద్రాచలం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్‌లు మంచి ప్రవర్తన కలిగి సమాజంలో నడుచుకుంటే వారిపై ఉన్న రౌడీషీటర్‌ను ఎత్తివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్ఐ మధుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రికెట్ లీగ్‌లో పాల్గొన్న క్రీడాకారులు

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద కే.వీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ టోర్నమెంట్ పోటీలు గురువారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. కన్నాయిగూడెం వర్సెస్ చిన్ననల్లబెల్లి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఉత్తమ ఆటను కనపరిచిన మిట్టుభాయ్‌కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట రమేష్, ఏఎస్‌పీ మండల అధ్యక్షుడు రవి, కొత్తపల్లి ఉపసర్పంచ్ అందించారు. అలాగే మరొక మ్యాచ్‌లో అమృతాపురం వర్సెస్, జడ్.వీరాభద్రాపురం మధ్య ఆసక్తికరంగా మ్యాచ్ కొనసాగగా వీరభద్రాపురం విజయం సాధించింది. విజయాల్లో కీలకంగా ఆటను ప్రదర్శించిన పండుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును టీఆర్ఎస్ నాయకులు జానిపాషా, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు, దామెర్ల శ్రీనివాసరావు, కెల్లా శేఖర్‌ల చేతులమీదుగా అందించారు. మరొక మ్యాచ్‌లో మారేడుబాక, గోవిందాపురం మ్యాచ్‌లు తలపడగా ఉత్తమ ఆటను కనపరిచిన గోపాల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును జర్నలిస్టు చేతులమీదుగా అందించారు.

## పేదింటి ఆడబిడ్డల పెద్దకొడుకు కేసిఆర్

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

*భూపాలపల్లి రూరల్, మార్చి 9, (ప్రభాతవార్త*

పేదింటి ఆడబిడ్డలందరికీ పెద్ద కొడుకు సిఎం కేసిఆర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. ఈసందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 96మందికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులతో పాటు 28మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మండల లావణ్య, భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, బిఆర్ఎస్ రూరల్ అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తహశీల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

**మహబూబాబాద్,మార్చి09.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం ద్వారా అనేకమంది పేదలు లబ్ధిపొందుతున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 97మంది లబ్ధిదారులకు 31,11,000 రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఈ పథకం వర్తించని వ్యాదులకు పేదలు చికిత్స చేయించుకుంటే సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా వారికి చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో ప్రజాకర్షక్ పథకాలను రూపకల్పన చేసిన సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఇన్ని రకాలుగా మనకు ఉపయోగపడుతున్న కేసీ ఆర్ రుణం ఒక్క ఓటు ద్వారానే మనం తీర్చు కోగలుగుతాం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె రవి, ఎండి ఫరీద్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కన్నతల్లిని రోడ్డున పడేసిన ప్రబుద్ధులు



**బయ్యారం,మార్చి09,ప్రభాతవార్త:** కడుపులో శిశువుగా ఉన్నప్పుటి నుండి నడకనేర్పి బడికి పంపి కొడుకులు కాచుకుని చూసుకునేది కన్నతల్లి మాత్రమే. తాను తిన్నా తినకపోయినా బిడ్డల కడుపునింపే తల్లికి అన్నంపెట్టడం బిడ్డగా ప్రతి కొడుకు బాధ్యత. అలాంటి తల్లి వృద్ధాప్యదశలో ఉన్నప్పుడు ఏ అండా లేక రోడ్డున పడి బిక్షాటన చేసి కడుపునింపుకునే హృదయ విధారక సంఘటన గురువారం బయ్యారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం జగ్నతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ చంద్రు-జాంకిల దంపతులకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుళ్ల సంతానం. పెద్దకొడుకు ఇస్లావత్ శంకర్, చిన్నకొడుకు ఇస్లావత్ బీమ్లా. చంద్రు బ్రతికున్నప్పుడు కడుపున పుట్టిన పిల్లలు తమను వృద్ధాప్యంలో చూసుకుంటారనే నమ్మకంతో ఉన్న ఎకరం భూమిని కొడుకుల పేరుమీదకు మార్పించారు. తండ్రి మరణాంతరం వయసుమీరిన తల్లి జాంకీ కొడుకులకు, కోడళ్లకు భారం అయింది. తల్లికి తిండి పెట్టాలంటే తండ్రి రాసిచ్చిన భూమిని వదులుకుంటే బాధ్యత తీసుకుంటామని ఆస్తిమీద దురాశతో కొడుకులు, కోడళ్ల తల్లిని రోడ్డున పడేశారు. చేరదీసే దిక్కులేక తల్లి జాంకీ బిక్షమెత్తుకొని కడుపునింపుకుంటుంది. రోజురోజుకు వయసు సహఖరించకపోవడంతో దయనీయ స్థితిలో బయ్యారం పోలీసులను ఆశ్రయించింది. ఇదేవిషయమై కని పెంచిన కొడుకులు పట్టించుకోవట్లేదని, కోడళ్లు, మనవళ్లు, మనవరాళ్లు కూడా పలకరించిన పాపాన పోలేదని ఆ తల్లి బోరున విలపించింది. గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు తన వేదన చూసి ఇప్పటికైనా తనకు భరోసా కల్పించాలని ఆ తల్లి విన్నవించుకుంది.

# పది విద్యార్థులు విజయం సాధించాలి

**మహబూబాబాద్ రూరల్,మార్చి09,ప్రభాతవార్త:** త్వరలో జరుగనున్న పరీక్షలల్లో పదొవ తరగతి విద్యార్థులు విజయం సాదించాలని నాయకులు అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భగత్‌సింగ్ స్టడిసర్కిల్ ఆధ్వర్యంలో పరీక్షల పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం సంఘం అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, అందులో చదివే పేద విద్యార్థులకు పరీక్షలు వ్రాసే క్రమంలో ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ప్రశాంతంగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీనాధ్‌రెడ్డి, తండా వనజ, వెంకట్రాంనర్సయ్య, భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి గంగాదర శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, కొండె ఉప్పలయ్య, హన్మంతు, శ్రీనివాస్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**-మాదాపురంలో..**

మండలంలోని మాదాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదొవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషన్‌సొసైటి ఆధ్వర్యంలో పరీక్షలకు సంబందించిన పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ, గౌరవఅధ్యక్షుడు మేకల కృష్ణ, సర్పంచ్ బొబ్బ పద్మావెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.




# వివోఏల సమ్మెను జయప్రదం చేయాలి

**మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి09,ప్రభాతవార్త:** మహిళా సంఘాల సభ్యుల అభ్యున్నతికి, మహిళల సామాజిక,ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వడానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐకేపి వివోఏల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 16,17,18తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. గురువారం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహిళల్లో ఆర్థికచైతన్యం పెంపొందించే క్రమంలో డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు నిర్వహణలతో పాటు ప్రభుత్వ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఇంత వెట్టిచాకిరి చేస్తున్న వివోఏల పట్ల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే ఐకేపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీసవేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చింతా మౌనిక, కృష్ణవేణి, శ్రీలత, పురుషోత్తం, లలిత, సైదులు,కళ్యాణ్, తోట పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి



**మహబూబాబాద్, నెహ్రూసెంటర్,మార్చి09,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్‌పై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని వెంటనే అతన్ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని సర్వాయిపాపన్న గౌడసంఘం మానుకోట జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బూరుగు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల నేతలను చంపుతామని బెదిరించి రాజకీయంగా ఎదగనీయకుండా అణగద్రొక్కుతున్నారని ఆరోపించారు. ఒక బాధ్యతాయుత పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి చట్టాలు, రాజ్యాంగం అంటే గౌరవం లేకపోవడం నేరపూరిత చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.సుధాకర్‌గౌడ్ సామాజిక వర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అనేకసేవా కార్యక్రమాలు చేపడుతూ నిరంతరం ప్రజల మద్యలో ఉంటూ ప్రజల్లో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉండే వ్యక్తి చెరుకు సుధాకర్‌గౌడ్. అతని రాజకీయ ఎదుగుదలను చూసి కోమటిరెడ్డి ఒర్వలేక ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పూనుకున్నాడని వాపోయారు. సుధాకర్‌గౌడ్‌తో పాటు తన కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రాణహాని జరిగినా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పెర్కొన్నారు. అలాగే రానున్న రోజుల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని బూరుగు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు



**మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి09,ప్రభాతవార్త:** జిల్లాలోని పర్వతగిరి గ్రామానికి చెందిన గూదె కృష్ణగౌడ్ గురువారం ఉదయం రోజువారిలాగే తాటికళ్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కి ప్రమాధవశాత్తు కిందపడి గాయాలపాలైయ్యాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పొగుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు దొంతు రాంమూర్తిగౌడ్, జిల్లా కార్యదర్శి గడ్డం బాబుగౌడ్‌లు పరామర్శించారు. తాటిచెట్టుపై నుండి పడడంతో అతనికి కాలు పూర్తిగా విరిగిపోవడమే కాకుండా తీవ్ర గాయాలపాలయ్యాడు. కృష్ణది బీద కుటుంబం కావున రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఉపసర్పంచ్ రాంపల్లి వెంకన్న, నాయకులు పందెం రమేష్, సునీల్, మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**కురవి,మార్చి09,ప్రభాతవార్త:** మండలంలోని నేరడ గ్రామానికి చెందిన తుడుం ప్రశాంత్ గత 2సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి ఆనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీరామకృష్ణ విద్యాలయం 1995-96బ్యాచ్‌లో అతనితో కలసి పదొవ తరగతి చదివిన స్నేహితులు కలసి తుడుం ప్రశాంత్ కుటుంబానికి రూ.55,100రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, పాపయ్య, కోబాల్‌సింగ్, జగన్‌మోహన్, హషం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

నెల్లికుదురు, మార్చి 8, ప్రభాతవార్త









అంతర్జాతీయ మహిళా దినోత్సవంను కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబాద్ జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....మగువ..సృష్టికి మూలం, ఆవనిలో సగం, ఆకాశంలో సగం..కానీ అవకాశాల్లో మగవాళ్ళతో పోటీ పడుతున్న కొన్ని రంగాల్లో కాస్త వివక్షతకు గురువుతున్నప్పటికీ, దూసుకపోతూ మహిళలుగా సత్తా తమ చాటుతున్నామన్నారు. మహిళ గొప్పతనాన్ని తెలియచేసేలా, మహిళా సాధికారతకు పట్టం కట్టేలా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామన్నారు. కానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు భద్రత,సముచిత స్థానం లేకపోవడం బాదాకరమన్నారు.కాంగ్రేస్ పార్టీ పాలనలో మహిళలకు 33శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసి మహిళలకు పెద్దపీత వేశారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కేటిఆర్ నీ మంత్రివర్గంలో ఒక్క మహిళకు మంత్రి ఇచ్చావన్నారు. నేడు తెలంగాణలో ఆత్యాచారాలు ఎక్కువగా జగరుతున్నాయన్నారు. దిశ,డార్టర్ ప్రితీ హత్యలకు ప్రభుత్వమే బాద్యత వహించాలన్నారు. ఎలక్షన్‌లో మహిళాల ఓట్ల కోసమే మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నావా..! కేటిఆర్ అని చమత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోత్ బాలాజీ నాయక్, నాయకులు తూళ్ళ ప్రణయ్,సలుగు పూర్ణచందర్, రత్నపురం యాకయ్య, వరిపెల్లి పూర్ణచందర్, ఎచ్ మల్లేష్, అజ్గర్ అలీ,ఆకుల కోంరెల్లీ, సలుగు బ్రహ్మయ్య, చట్ల యాకయ్య, బాస్కర్‌నాయక్‌లతోపాటు మహిళలు రేష్మ, మైబుల తోపాటు పలువురు పాల్గొన్నారు. అదే విదంగా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో బిఎస్‌పి మహబాద్ జిల్లా ఇంచార్జీ దార్ల శివరాజ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవంను నిర్వహించి,పలువురు మహిళలను శాలువాలతో సన్మానించారు. కాగ మహిళా దినోత్సవంను పురష్కరించుకుని జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి చేతుల మీదుగా స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్‌లతోపాటు మండలంలోని రాజులకొత్తపెల్లి సబ్‌సెంటర్ పిచ్‌సీ ఏఎన్ఎం రోజారాణిలకు మహబాద్‌లో జరిగిన మహిళ దినోత్సవ కార్యక్రమంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నర్సింహులపేటలో.........

నర్సింహులపేట ః మహిళ సాధికారతతోనే సమాజ ప్రగతి సాద్యం అవుతుందనే విశ్వాసంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక సర్పంచ్ వేములు రజితారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురష్కరించుకుని రజితారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారన్నారు. ఈ సందర్భంగా 90ఏండ్ల వృద్దురాలు సురబోయిన పార్వతమ్మను, ఆదర్శ మండల సమాఖ్య అధ్యక్షురాలు మంద సంద్యను,వార్డ సభ్యులను,అంగన్‌వాడీ ఆయాలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనసూర్య, కొండబత్తిని ఉమా, వడ్డెపల్లి నాగలక్ష్మి, విద్యార్ధి,విద్యానీలు పాల్గొన్నారు.

## దంతాలపెల్లిలో.....

దంతాలపెల్లి ః ప్రతి విషయంలో మహిళలు ముందుండాలని ఎంపిపి ఓలాద్రి ఉమ అన్నారు. బుధవారం మండలంలోని మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆమె మాట్లాడుతూ.. రాజకీయంగా ఇతర రంగాలల్లో మహిళల పాత్ర ఎంతో కీలకంగా ఉంటూ దేశభవిష్యత్తును మార్చే శక్తి మహిళలకే ఉందని అన్నారు. అనంతరం పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమణ, చైతన్య, ఎంపిడివో విజయలక్ష్మి, సర్పంచ్‌లు శ్రీలత, సుశ్మగౌడ్,నాయకులు నరేష్, సంజీవరావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఇష్టంతో చదవి లక్ష్యాన్ని చేరుకోవాలి -డిఏఈఓ సత్యనారాయణ

### -ఏలాంటి మానసిక ఓత్తిడికి గురికావద్దు

నెల్లికుదురు, మార్చి 8, ప్రభాతవార్త




విద్యార్ధులు సంవత్సర కాలంగా కళాశాలలో అద్యాపుకులచే నేర్చుకున్న జ్ఞానాన్ని క్రమశిక్షణతో కూడిన ఇష్టంతో చదవి నెమరువేసుకుని పరీక్షల్లో మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి మహబాద్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా అధికారి సమ్మెట సత్యనారాయణ విద్యార్ధులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటుచేసిన కళాశాల వార్షికోత్సవ, విద్యార్ధుల విడ్కోలు సమావేశంనకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....ఇంటర్మీడియేట్ విద్యార్ధులకు వార్షిక పరీక్షలు కేవలం వారం రోజులే ఉన్నందున విద్యార్ధులు ఏలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషిచేస్తుందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్ధులకు ఉద్దేశించి మాట్లాడుతూ....మీరు రాయబోయ్యే వార్షిక పరీక్షలకు మంచి ప్రణాళికతో చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఇప్పటికి విద్యార్ధులకు భోదనపసరమైన సందేహాలు ఉంటే కళాశాల అద్యాపకులతో నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రవీందర్, మహబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేందర్, జిల్లా లైబ్రరీ సంఘం అధ్యక్షులు అశోక్ కుమార్, విశ్రాంత ఉపన్యాసకులు ఏరి నారాయణ, సూఫరిన్‌డెంట్ పక్రుద్దీన్, కళాశాల అద్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దుప్పటి శ్రీనివాస్, స్పోర్టు ఇంచార్జీ బాబు, రాంమూర్తి, వెంకటేశ్వర్లు, మహేందర్, సతీష్, యాకన్న, అనిల్ కుమార్, అనిత, సుబాష్, స్పందన, సైదా, ప్రదీప్ కుమార్ సిబ్బంది బొనగిరి గౌరీశంకర్, కెక్కెర్ల లక్ష్మన్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీటీసీ అర్క పుష్పలతను మాజీ ఎంపీ, బీజేపీ నేత రాథోడ్ రమేశ్ శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా రాథోడ్ రమేశ్ మాట్లాడుతూ మహిళ మూర్తులు అన్ని రంగాలలో రాణించాలని, బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీఆదివాసీ మహిళను రాష్ట్ర పతి చేయడ జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిడాం భీంరావు, ఎస్‌టీ సెల్ అధ్యక్షుడు మరప రాజు, ఎంపీటీసీ పద్వాల్ విజయ్ సింగ్, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ దీపక్‌సింగ్ శేకవత్, మండల పార్టీ అధ్యక్షులు ఆరెల్లి రాజలింగం, మండల ప్రధాన కార్యదర్శి గెడం భరత్ పాల్గొన్నారు.

## చర్యలు ఎప్పుడూ..!

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మహిళలు ప్రభుత్వ వేతనం పొందుతూ బీడీ పింఛన్ కూడా పొందుతున్నారు. ఈవిషయంపై గతంలో పలుమార్లు పలు వార్త దినపత్రికల్లో ప్రచురితమైంది. కానీ ఇప్పటి వరకు ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారులపై మండలవాసులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మరి ప్రభుత్వ వేతనం పొందుతూ బీడీ పింఛన్ కూడా తీసుకోవచ్చునా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరి ప్రభుత్వ అధికారుల దృష్టికి వెళ్లినా కూడా పట్టించుకోవడం లేదా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ వేతనాన్ని పొందుతూ బీడీ పింఛన్ తీసుకునే వారిని గుర్తించాలని కోరుతున్నారు.ఏ ఆధారం లేని వారికి పింఛన్ అందించాలని కోరుతున్నారు.

# వైభోవంగా వెంకటేశ్వరుడి కళ్యాణం

నర్సింహులపేట,మార్చి 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలో చిన్నతిరుపతిగా పేరుగాంచిన శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం ఆలయ సన్నిదిలో బ్రహోత్సవాల్లో బాగంగా మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. శ్రీవెంకటేశ్వ రస్వామి కళ్యాణం వేద పండితుల వేదమంత్రోచ్చా యలు, మంగళ వాయిద్యాలు మద్య కడు కమనీయంగా సాగిన కళ్యాణాన్ని తిలకిం చేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఇంటింటా తలంబ్రాల బియ్యం సేకరించి వెంకటేశ్వ స్వామిని, పద్మావతి, అలివేలు మంగమ్మల విగ్రహాలను గరుడవాహనంపై ఎదురు కోలాటాల మద్య ఊరేగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజి జిల్లా పరిషత్ చైర్మెన్ మెరుగు సత్యనారాయణ,విమలమ్మ దంపతులు పుస్తె, మెట్టెలతోపాటు పట్టువస్త్రాలను ఆలయంలో సమర్పించారు. భక్తులు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, దేవస్థానం చైర్మెన్ బొల్లం రమేష్, దేవాదాయ శాఖ అధికారి కవిత, ఆలయ ఈఓ వేణుగోపాల్, అర్చకులు నందనాచార్యులు, రాంబాబు, పాలకవర్గం సభ్యులు వెంకన్న,వీరునాయక్, మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి, అర్‌ఎస్ఎస్ జిల్లా సభ్యులు సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, వీరన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం మహిళ

### -తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్

బోథ్, ప్రభాతవార్త:

సృష్టికి మూలం మహిళ అని తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మండలంలోని బాబెరతండా గ్రామానికి చెందిన ఆత్రం సుశీల్ గవర్నర్ చేతుల మీదుగా స్వచ్ఛ అవార్డు అందుకున్నారు. ఆత్రం సుశీల్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఊరురూ తిరిగి మరుగుదొడ్లపై, మొక్కలు నాటడంపై అవగాహన కల్పించి ప్రజలను ప్రోత్సహించి విజయం సాధించారు. ఇందుకు గాను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.

# గర్భిణీలకు దంత సంరక్షణ చర్యలు అభినందనీయం

**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త**

గూడూరులోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో గర్భిణీలకు దంత సంరక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయమని ఎంపిపి సుజాత, జెడ్పీటీసి సుచిత అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన గర్భిణీల దంత సంరక్షణ శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్యరక్షణలో దంత సంరక్షణ ప్రధానమైనదిగా గుర్తించిన వైద్యులు ఆ దిశగా ఒక క్రమ పద్దతిలో ఈ కార్యక్రమం కొనసాగించడం మంచి పరిణామమన్నారు. ఆసుపత్రి సూపరింటెంట్ వీరన్న, దంత వైద్య నిపుణుడు భరత్‌రెడ్డిలు మాట్లాడుతూ గర్భధారణ సమయంలో మధ్యన మూడు మాసాలు నోటి సమస్యలకు సర్జరీ చేయుటకు అనువైన కాలమని అన్నారు. నోటి సమస్యలతో భాధ పడే వారు సరైన ఆహారం తీసుకోలేని పరిస్థితిలో ఆరోగ్యవంతులైన బిడ్డలకు జన్మనివ్వలేరని, నెలలు నిండని ప్రసవాలు జరుగుతాయని అన్నారు. హార్మోన్ల హెచ్చుతగ్గుల వల్ల చిగుళ్లు పచ్చి చేసి జింజివైటిస్ అనే చిగుళ్ల సమస్య వస్తుందని, దంత వైదుృలు దానిని నివారిస్తారని అన్నారు. గర్భిణీలకు పలు సూచనలు చెప్పి మందులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా జెడ్పీటీసి, ఎంపిపిలతో పాటు ఎంపిడిఓ రోజారాణిలను వైద్యాధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ఎర్రయ్య పాల్గొన్నారు.



# మహిళా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త**

మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక ధృష్టి సారిస్తున్నదని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష అన్నారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలో 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని జెడ్పీటీసి సుచిత్ర, ఎంపిపి సుజాతలతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ప్రతి మంగళ వారం పిహెచ్‌సిలో మహిళల ఆరోగ్య పరీక్షల కొరకు ప్రత్యేక వైద్య సేవలు అమలులో ఉంటాయన్నారు. ఎనిమిది రకాల వ్యాధులకు సంబంధించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వ్యాధి నిరార్ధణ తర్వాత అవసరమైన చికిత్సలు అందజేస్తారని, మెరుగైన వైద్యం అవసరమున్న వారిని పెద్ద ఆసు పత్రులకు కూడా రెఫర్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కల్పించిన ఈ అవకాశాన్ని మహిళలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి డిఓ ఎర్రయ్య, ఎంపిడిఓ రోజా రాణి, సర్పంచ్ తులసీరాం, బీరవెల్లి వేణుగోపాల్‌రెడ్డి, వైద్యాధికారులు యమున, రాంబాబులతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొ న్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి యము నను శాలువాతో

# మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం

**గంగారం, మార్చి 8, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గంగారం మండలానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులను అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు గంగారం మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి సభ్యురాలు ఈసం రమ, ఎంపిటిసి భధ్రక్క, సర్పంచ్ సారక్కలను అధికారులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి బాలరాజు, డాక్టర్ ప్రత్యూష, ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిద్దబోయిన రమాదేవిలతో పాటు ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త**



పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కుండె కిషన్ తల్లి కుండె లక్ష్మి మంగళవారం రాత్రి మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామిలు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి జిల్లా కార్యదర్శి చెల్పూరి వెంకన్న, మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్ కూడా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి వృద్ధురాలు లక్ష్మి ఒక్కసారిగా అస్వస్థతకు గురికాగా స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించామని, ఆ సమయంలో సరైన వైద్యం అందక ఆమె మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

# పారిశుధ్య సిబ్బందికి చీరెల పంపిణి



**కేసముద్రం (ఇనుగుర్తి), మార్చి 8, ప్రభాతవార్త**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇనుగుర్తి మండల కేంద్ర గ్రామపంచాయతికి చెందిన మహిళా పారిశుధ్య సిబ్బందికి సర్పంచ్ దార్ల రామ్మూర్తి ఆధ్వర్యంలో బుధవారం చీరెలు, స్వీట్లు పంపిణి చేసారు. మహిళా దినోత్సవం నాడు తమ సిబ్బందిని సన్మానించుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. మహిళల త్యాగాలను గుర్తించి వారికి ఒకరోజు కేటాయించడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఆలేటి శ్రీను, ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, పి.రవీందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# గూడూరులో పొదుపు సంఘాల మహిళల ర్యాలీ

**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఉదయశ్రీ మండల సమాఖ్య ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలు బుధవారం గూడూరులో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రారంభించిన ఈర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. మహిళా సాధికారికతకు సంబంధించి పలు నినాదాలు చేసారు. మహిళా దినోత్సవం సందర్భంగా మాతృమూర్తి నీకివే వందనాలు అంటూ ముద్రించిన ప్లెక్సీలను ర్యాలీలో ప్రదర్శించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం చేపట్టి మహిళాదినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బానోతు సుజాత, జెడ్పీటీసి గుగులోతు సుచిత్ర, డిటిడిఓ ఎర్రయ్య, ఎంపిడిఓ రోజారాణి, ఐకెపి ఎపిఎం రవీందర్, సిసిలు, విఓఎలు, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# గూడూరులో ఎమ్మార్పీఎస్ పాదయాత్ర

**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈనెల 15న ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర రాజధాని దిగ్బంధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంద కుమార్‌మాదిగ కోరారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదిగల సంగ్రామ పాదయాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం గూడూరులో కూడా పాదయాత్ర నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చట్టబద్దత కల్పించకుండా మోసం చేస్తున్నదని, కేంద్ర ప్రభుత్వంపై కొనసాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్ దిగ్బందం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తడుగుల విజయ్, పాశం సాంబయ్య, బోడ ఎల్లయ్య, హెచ్చు శివ, శాగంటి రమేష్, గుర్రాల ఉపేందర్, సాంబయ్య, రవి, వెంకన్న, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వితంతు మహిళకు పిడిఎస్ సంస్థ సాయం

**కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త**



మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన వితంతు మహిళ ఆవుల సరితను మహిళా దినోత్సవం సందర్భంగా మండలానికి చెందిన పిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బనిషెట్టి విజయ, వెంకటేష్‌లు బుధవారం పరామర్శించారు. సరిత భర్త వెంకన్న నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి పిల్లల్లో శివాని అనే బాలిక అంతుపట్టని వ్యాధితో భాధ పడుతున్నది. భర్త లేక కుటుంబ పోషణ భారం మీదపడి ఇబ్బంది పడుతున్న సరితను ఈ సందర్భంగా కలిసిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆమెకు మనోధైర్యం చెప్పి ఆర్థికసాయమందించారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

**కేసముద్రం (ఇనుగుర్తి), మార్చి 8, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండాకు చెందిన జాటోతు చీన్యానాయక్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎంపి కవిత బుధవారం పరామర్శించారు. రోదిస్తున్న కొడుకు రాంజీ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాసరెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, పొన్నాల యుగేందర్, ఆసీఫలీ, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం... ఇంటికి సౌభాగ్యం

## ఆరోగ్య మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## మహిళా దినోత్సవ వేడుకలలో కలెక్టర్ కృష్ణ ఆధిత్య



**ఏటూర్‌నాగారం, మార్చి 08,ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యమని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళా క్లీనిక్ ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తుందని కలెక్టర్ కృష్ణ ఆధిత్య అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో అందించే సేవలు డయాగ్నోస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, సూక్ష్మ పోషక లోపాలు, ఇంటర్నల్ ఇన్‌పెక్షన్స్, కుటుంబ నియంత్రణ, ఋుతు సమస్యలు, మెనోపాస్, లైంగిక వ్యాధులు, అధిక శరీర బరువు తదితర సమస్యలపై మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య నిపుణులచే అందిస్తున్న సేవలను సధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. వారంలో ఒక రోజు మంగళవారం వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 365 రోజులు సేవలందించబడుతాయని తెలిపారు. అన్ని వయసులగల మహిళలకు ఎనిమిది రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం ఆకులవారి ఘన్‌పూర్‌లోగల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం పీవో అంకిత్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మహిళలంతా సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలున్నట్లయితే హెల్త్ డెస్క్ ములుగు జిల్లా ప్రధాన వైద్యశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య, జిల్లా జెడ్పి కో ఆప్షన్ మెంబర్ వలియాబీ సలీం, ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, స్టేట్ ఆరోగ్య మహిళా ప్రోగ్రాం అధికారి డా. పృధ్వీ, వైద్యాధికారులు డా. వెంకటేశ్వరరావు, డా. సుమలతలు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో ముందంజలో ఉన్న మహిళలు

## ఎలాంటి సమస్యనైనా సాధించే ప్రతిభ మహిళలది

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహిళలు శక్తివంతమైనవారని, వారు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మహిళలను కొనియాడారు. అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ, మున్సిపల్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్‌హాల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మహిళలు చాలా శక్తివంతమైన వారని, వారు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారని, రాణి రుద్రమదేవి వంటి నాయకురాలు పరిపాలించిన గడ్డ మనదని, మహిళలకు కావాల్సిన అవకాశాలను మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈసందర్భంగా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, ఆసరాపెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అవన్నీ కొనసాగే విధంగా చర్యలు చేపడుతుందన్నారు. జనగామ జిల్లా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కోట్లరూపాయలను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమానికి మహిళలందరు పెద్దఎత్తున పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో చాలా ప్రతిభ ఉంటుందని వారు ఏరంగంలోనైనా అభివృద్ధి సాధించగలరని కొనియాడారు. వారందరికి ఎటువంటి సమస్యనైనా పరిష్కరించగలరని తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ మెంబర్ గద్దల పద్మ మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి అవసరాలు, సమస్యలు వచ్చినా రాష్ట్ర మహిళా కమిషన్ టోల్‌ఫ్రీ నంబర్ 9490555533ను సంప్రదించాలని ఆమె కోరారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పద్మజరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, ఎంపీపీ కళింగరాజు, వైస్‌చైర్మన్, ఎంపీపీ కొమురవెల్లి కీర్తన, చైర్‌పర్సన్ బాల్దె పద్మ, మాజీ కౌన్సిలర్ బండపద్మ, కౌన్సిలర్ అనిత, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ భిక్షపతి, జిల్లా మహిళా అధికారులు జయంతి, డిడబ్ల్యుం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కృష్ణప్రియ, జిల్లా సీఈవో వసంత, డీఎస్‌వో రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



## ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు

**ఐనవోలు,మార్చి08,ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమౌతుందని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీపీ మార్నేని మధుమతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మధుమతి మాట్లాడ్లారు. ఆడపిల్లలను చదివించడంలో వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. అనంతరం ఎంపీపీతో పాటు మహిళలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొత్తూరి కల్పన,చాట్ల అరుణ, మండల నాయకురాలు దేవిక రెడ్డి, కోమలత, మమత, భారతి, సిహెచ్‌వో సునంద, పిహెచ్‌ఎన్ సరస్వతి, హెచ్‌ఈవో రాజేంద్రప్రసాద్, ఏఎన్‌ఎంలు మారమ్మ, ప్రసన్న, విజయ్ మేరీ, శ్యామల, రజిత, మంజుల, రోజా, అనిత, సతీష్‌చారి, భాస్కర్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### పంతినిలో....

పంతిని గ్రామ పంచాయితీ ఆవరణంలో హన్మకొండ నెహ్రూ యువ కేంద్రం,స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ కర్మిళ్ల ప్రేమలత పూర్ణచందర్‌రావు, వివోఏ కొదటి మంజులతో పాటు జీపి సిబ్బంది ఐలపాక సుమలత, సుల్తాన్, రజితలను శాలువాలతో సత్కరించారు.ఎన్‌వైకే వాలంటర్ దోమల నవీన్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నన్నూరి రాజేందర్, శగంటి రాజు,మడూరి తరుణ్ ,మడూరి రోహిత్, వెంకటేశం, శివ, బత్తిని అశోక్, గ్రామస్తులు ఉన్నారు.

# సమానహక్కు ఉద్యమంలా కొనసాగాలి

## ఎంపి మాలోతు కవిత, కలెక్టర్ శశాంక




**మహబూబాబాద్,మార్చి08,ప్రభాతవార్త:** మహిళల భాగస్వామ్యం పెంచేందుకు సమానహక్కు ఉద్యమంలా కొనసాగిస్తేనే తప్ప తగినన్యాయం చేకూరదని మహబూబాద్‌పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశమందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక,ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలసి ఎంపి కవిత పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ..సమానహక్కు ప్రకటించినా పొందలేకపోతున్నామనే భావన మహిళల్లో ఉండిపోయిందని ఉద్యమంలా కొనసాగిస్తేనే భాగస్వామ్యాన్ని అందుకోగలుగుతామన్నారు. ప్రతి మహిళలకు ఆత్మస్థైర్యం పెంపొందించేది విద్య అని విద్యతోనే ఏదైనా సాదించగలుగుతామన్నారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. తల్లి,తండ్రి, గురువ, దైవం అని సరోజినినాయుడు, ఝాన్సీ రుద్రమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళలే కాక పూర్ణ వంటి మహిళ కూడా ఎవరెస్టును అధిరోహించి మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ.. మహిళల స్థితిగతులు మెరుగయ్యాయని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటూ తోటి మహిళలను ఎదిగేలా చూడాలన్నారు. మహిళల సేవలు ఎనలేనివని, సమాజంలో రాణిస్తున్నామంటే మహిళలే కారణమన్నారు. కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భాగస్వామ్యమే ఎక్కువగా ఉందన్నారు. మంత్రిగా, పార్లమెంట్ సభ్యురాలిగా, జెడ్పీచైర్‌పర్సన్‌గా, ప్రజాప్రతినిధులుగా ఉన్నారని అన్నిరంగాల్లో పోటీపడడం సంతోషకరంగా ఉందన్నారు. 16మంది ఎంపిపిలు ఉండగా అందులో 12మంది మహిళలే ఉన్నారని, 16జెడ్పీటీసీలు ఉండగా 11మంది మహిళలే అని, 461మంది సర్పంచ్‌లు ఉండగా 265మంది మహిళలే అని, 191ఎంపిటీసీలకు 116మంది మహిళలేనని, ఉద్యోగాలలో కూడా 30శాతం మహిళలే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డేవిడ్, సీఈవో రమాదేవి, నాగవాణి,స్వప్న, ఛత్రునాయక్, వరలక్ష్మి, తహశీల్దారు నాగభవాని తదితరులు పాల్గొన్నారు.

# గంగారం తహశీల్దార్ సస్పెన్షన్

## ఇంచార్జిగా డిటి పద్మావతి



**గంగారం, మార్చి 8, ప్రభాతవార్త** గంగారం మండల తహసిల్దార్‌గా పని చేస్తున్న సూర్యనారాయణపై సస్పెన్షన్ వేటు పడింది. పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు జరుగుతున్న కసరత్తుకు సంబంధించి తహసిల్దార్ తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నాడన్న అభియోగంపై జిల్లా కలెక్టర్ శశాంక ఈ చర్యలు చేపట్టారు. హక్కు పత్రాల జారీకి సంబంధించి దాఖలైన క్లైయిమ్‌లను పరిష్కరించేందుకు ముందుగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమంలో తహసిల్దార్ పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం ప్రదరి ్శంచినట్లు తన విచారణలో గుర్తించిన కలెక్టర్ గంగారం తహసిల్దార్ సూర్యనారాయణను విధుల నుండి సస్పెండ్ చేస్తూ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసారు. గంగారం మండల ఇంచార్జి తహసిల్దార్‌గా అదే కార్యాలయంలో డిటిగా పని చేస్తున్న పద్మావతిని నియమిస్తున్నట్లు కూడా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.

# మహిళలకు సమన్యాయం కల్పించాలి

**మహబూబాబాద్,నెహ్రూ సెంటర్,మార్చి08,ప్రభాతవార్త:**

అన్ని రంగాల్లో మహిళలకు సమన్యాయం కల్పించాలని తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూతం వీరన్న డిమాండ్ చేశారు. బుధవారం పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలపై కుల,మతోన్మాద పాసిష్టు దాడులకు వ్యతిరేకంగా శ్రామిక హక్కులకై పోరాడాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారని వారు విముక్తి పొందేవరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిన్న, మంజుల, రేణుక, మల్లమ్మ, మైబుబి, పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు.

